నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శనివారం | మార్చి 29, 2025 | www.navatelangana.com

ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు..






ప్రణాళికాబద్ధంగా నల్గొండ పట్టణ అభివృద్ధి

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవ తెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రణాళిక బద్ధంగా నల్గొండ పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం పట్టణ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, నల్గొండ మున్సిపల్ పరిధిలోకి వచ్చే అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. శుక్రవారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్యాలయంలో నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో రానున్న మూడు నెలల్లో తాగునీరు ,విద్యుత్తు, తదితర సమస్యలు తలెత్తకుండా ఉండేందుకుగాను తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం టౌన్ పట్టణంలో ఎలాంటి తాగునీటి సమస్య లేదని, రానున్న పది పదిహేను రోజుల్లో పది పదిహేను రోజుల్లో వరి కోతలుపూర్తయితాయని, అప్పుడు నల్గొండ పట్టణానికి సమీపంలో ఉన్న పానగల్ ఉదయ సముద్రం రిజర్వాయర్‌ను పూర్తిగా నింపుతామన్నారు. దానివల్ల పట్టణంలో ఎలాంటి తాగునీటి సమస్య రాదని చెప్పారు. పట్టణంలో విద్యుత్ సమస్య లేకుండా 5 ఎంవిఏ ట్రాన్స్‌ఫార్మర్ తో పాటు, కోటి రూపాయలతో 8 ఎం వి ఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశామన్నారు. రూ.600 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ వంటివి చేపట్టామన్నారు. తడి, పొడి చెత్తను సేకరించేందుకు రానున్న 15 రోజుల్లో ఇంటింటికి కొత్తగా రెండు బుట్టలను ఇచ్చేందుకు టెండర్లు పిలువనున్నామని తెలిపారు. డంపింగ్ యార్డ్, ఎస్టిపీలను నూతన సాంకేతిక టెక్నాలజీతో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు పారిశుధ్యం విషయంలో సహకరించడంత ోపాటు, పన్నులు సకాలంలో చెల్లించాలన్నారు. ఎస్‌డిఎఫ్ ద్వారా 125 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందని, వచ్చే సంవత్సరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. టిఎఫ్ఐ డిసి కింద 12 కోట్లు ఐటీవలే మంజూరు చేయించడం జరిగిందని, జూన్ మొదటి వారంలోగా పట్టణంలోని అన్ని రహదారులపై డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ను పూర్తి చేస్తామని చెప్పారు. లతీఫ్ సాహెబ్ గుట్ట, బ్రహ్మంగారి గుట్టకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 120 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్డు నిర్మించనున్నామని,ఈ రెండు గుట్టలను కలిపేలా రోప్ వే మంజూరు చేస్తామని, వీటిని టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే నల్గొండ పట్టణ సమీపంలో బక్కతాయికుంట లిఫ్ట్ ఇరిగేషన్ ఈ పనులకు ఏప్రిల్ 3వ తేదీ శంకుస్థాపన చేయనున్నామని తెలిపారు.



అంతకు ముందు మంత్రి జిల్లా అధికారులతో పై అంశాలపై సమీక్షిస్తూ పట్టణంలో చేపట్టిన తాగునీటి ట్యాంకులతో పాటు, చండూరు, హాలియా పట్టణాలలో చేపట్టిన తాగునీటి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు . పానగల్ రిజర్వాయర్ను పూర్తిగా నీటితో నింపాలని, ఏకేబీఆర్ నుండి రెండు మోటార్లు నడిపిస్తూ పానుగల్ కూడా వచ్చేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నల్గొండ పట్టణంలోని తాగునీటి పరిస్థితిని ఆయన మాజీ కౌన్సిలర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా సమస్య వస్తే మొత్తం వార్డులను పర్యవేక్షించి చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, ట్రాన్స్కో ఎస్ ఈ వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవ తెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి



మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం గుడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం, వైద్య చికిత్సలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సుకు ఆమె హాజరై మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు గర్భిణుల చేతుల్లోనే ఉందన్నారు.వారు తీసుకునే ఆహారం,జాగ్రత్తల పైనే పుట్టబోయే పిల్లల ఆరోగ్యం ఆధారపడి ఉంటుందన్నారు.పౌష్టికాహారం తీసుకొని క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకొని, తల్లి, బిడ్డల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు .దేవరకొండ ప్రాంతంలో మహిళల్లో రక్తహీనత,మాత, శిశు మరణాలు, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు,మేనరిక వివాహల వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. అనంతరం ఆమె ఎంపీడీ, తహసిల్దార్ కార్యాలయాను తనిఖీ చేశారు తహసిల్దార్ కార్యాలయంలో ఫర్నిచర్ కొరత ఉందని తెలుసుకొని ఫర్నిచర్ సమస్యను తీరుస్తామని చెప్పారు.స్థానిక నాయకుల విజ్ఞప్తి మేరకు గుడిపల్లిలో పోలీస్ స్టేషన్ ఎర్పాటును పరిశీలిస్తమన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, దేవరకొండ ఏఎస్పీ మౌనిక గైనకాలజిస్ట్ డాక్టర్ విజయ,స్థానిక డాక్టర్ రాజేష్, ఎంపీడీవో పద్మ,తాహసీల్దార్ మధు ఐసీడీఎస్ ,పీహెచ్ సీ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆ సంఘం నల్లగొండ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం ఆ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాసా చారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అనేక రకాల సమస్యలు పరిష్కారం కాక ఆవేదనలో ఉన్నారన్నారు. నాలుగు పాత డీఏలు వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయ ఉద్యోగులకు వెంటనే పిఆర్సిని విడుదల చేయాలని, ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయులకు రావలసిన అన్ని రకాల ప్రయోజనాలను వెంటనే విడుదల చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జి నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షులు బడుగు అరుణ, నర్రా శేఖర్ రెడ్డి, జిల్లా కోశాధికారి వడ్డె రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, జి.అరుణ, జిల్లా కార్యదర్శులు సిహెచ్ రామలింగయ్య, గేర నరసింహ, ఎం శ్రీనివాసరెడ్డి, ఆర్ రమాదేవి, నలపరాజు వెంకన్న, పగిళ్ల సైదులు, కొమ్మరాజు సైదులు, వేదశ్రీ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఏం మురళయ్య ,వివిధ కన్వీనర్లు పాల్గొన్నారు.

ఉగాది నుంచి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం

తహసీల్దార్ హరిబాబు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఉగాది నుంచి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం ఇవ్వనుననట్టు తహసీల్దార్ హరిబాబు తెలిపారు. శుక్రవారం రేషన్‌షాపులకు సన్నబియ్యం తరలింపును ఆయన పరిశీలించారు. మిర్యాలగూడ పట్టణం, వేములపల్లి, మాడ్గులపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ మండలాలకు చెందిన 200 దుకాణాలకు 3700 క్వింటాళ్ల బియ్యం సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 88 దుకాణాలకు సుమారు 1400 క్వింటాళ్ల బియ్యం రవాణా చేశారు. అంతకుముందు రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. సన్నబియ్యం సక్రమంగా ఇవ్వాలని ఆదేశించారు. ఆయన వెంట పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్ ఎండి. జావేద్ ఉన్నారు.

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-మునుగోడు



పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చల్మెడ గ్రామంలో ఎన్ఆర్‌జిఎస్ నిధుల నుండి మంజూరైన రూ.5లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణంకు శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మునుగోడు నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తీర్ణంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగ స్వాతి, నాయకులు కొంక శంకర్ ,ఉప్పర బోయిన నరసింహ, లాలు, భూతరాజు సత్తయ్య, చంద్రయ్య, యాదయ్య రమేష్, పరమేష్ , అంజయ్య , వెంకన్న , సైదులు , మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ -నకిరేకల్



మండలంలోని మర్రూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ శేఖర్ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుదైద రవీందర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు ఉన్నారు.

నూతన రూట్లలో ఆర్టీసీ బస్సులను నడపాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఆర్టీసీ అధికారులు నూతన రూట్‌లలో బస్సులను నడిపి ప్రయాణీకుల ఇబ్బందులను తొలగించాలని ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నల్లగొండ రీజియన్ కమిటీ కార్యదర్శి కడియం రమేష్ కోరారు. శుక్రవారం ఆయన ఆర్టీసీడిప్యూటీ రీజియన్ మేనేజర్ వి.సుచరితను కలిసి నూతన రూట్లపై విన్నవించారు. మిర్యాలగూడ- అడవిదేవులపల్లి, సత్రశాల, మాచర్ల, మిర్యాలగూడ- నకిరేకల్, కొండాపురం- అర్వపల్లి చౌరస్తా- తుంగతుర్తి పల్లె వెలుగు సర్వీస్‌లు,మద్దిమడుగు, మిర్యాలగూడ- సాగర్, మాచర్ల కర్నూల్ ఎక్స్‌ప్రెస్ నడపాలని సూచించారు. అదేవిధంగా ఆర్టీసీ డిప్యూటీ రీజియన్ మేనేజర్ భీమ్‌రెడ్డిని కలిసి బస్సుల కండీషన్ మెయింటెన్స్ గురించి వివరించారు. మిర్యాలగూడ డిపోలో బస్సుల బ్రేకులు సరిగా రావని సెట్ కావడం లేదని, డిపోలో జరిగిన డ్యామేజీలను డ్రైవర్లపై వేస్తున్నారని ఈవిషయంలో మిర్యాలగూడ డిపో మేనేజర్లు తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నారని తెలిపారు. ఇలాంటివి పునరావృతంకాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ డివి.రత్నం, ప్రెసిడెంట్ కొర్ర లింగానాయక్స్, చైర్మెన్ అన్నిమల్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



నర్సరీల పై నిర్లక్ష్యం తగదు

నవతెలంగాణ - చండూరు

ప్రస్తుత వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో ఉన్న నర్సరీ మొక్కల పైన నిర్లక్ష్యం తగదని ఎంపీడీవో బండారు యాదగిరి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాపురం, నేర్మట గ్రామాల్లో నర్సరీ షెడ్లను పరిశీలించారు. మొక్కలకు ఉదయం, సాయంత్రం తప్పకుండా నీళ్లు అందించాలన్నారు. ఎండిపోయిన చోట మళ్లీ విత్తనాలు నాటాలని సూచించారు. గ్రామాలలో ఉపాధి కూలీలు తక్కువగా ఉన్నారని, కూలీల సంఖ్య పెంచాలని సిబ్బందికి సూచించారు. అనంతరం రికార్డులను ఆయన పరిశీలిం చారు. ఆయన వెంట ఎంపీ ఓ మాధవరెడ్డి, పంచాయతీ సెక్రెటరీలు ఉన్నారు.

మధ్యాహ్న భోజనం తనఖీ

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని రాంరెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం గ్రామ స్పెషల్ ఆఫీసర్ మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని పాఠశాల యాజమాన్యానికి మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. అదేవిధంగా పాఠశాలలో తాగునీటి సౌకర్యాలను పరిశీలించి, నీటి సమస్యలుంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య, వెంకటేశ్వర్లు, రత్నకుమారి, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్,జ్యోతిరావు పూలే విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని మేటి చందాపురం గ్రామపంచాయతీ ఇందుర్తి గ్రామంలో గురువారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు మేటి చందాపురం మాజీ ఎంపీటీసీ ఊరు పక్క సరిత నగేష్ ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్,గ్రామశాఖ అధ్యక్షులు ఐతగోని అశోక్ గౌడ్,లపంగి భిక్షం,ఏరుకొండ అబ్బయ్య,ఏరుకొండ లింగస్వామి,ఐతగోని గణేష్,యాదగిరి,దొడ్డి శ్రీను,గిరి లింగం,దొడ్డి మహేష్,లపంగి శంకర్,మహమ్మద్,యాసిన్,తదితరులు పాల్గొన్నారు.

నల్ల రిబ్బన్లతో ముస్లింల నిరసన

నవ తెలంగాణ- నకిరేకల్



కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన వక్ఫ్ సవరణ బిల్లుకు నిరసనగా శుక్రవారం సాయంత్రం రంజాన్ పవిత్ర మాసం చివరి జుమా నమాజులకు ముస్లింలు నల్ల రిబ్బన్లు ధరించి స్థానిక మెయిన్ సెంటర్ లోని మసీదు వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడారు.వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధంగా ఉందని, ఇది సవరణ కాదు సేకరణ కోసం ప్రవేశ పెట్టిన బిల్లుగా ఉన్నదన్నారు. బిల్లును బేసరత్తుగా వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ -క్లాక్ టవర్



ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. ఆ సంఘం సమావేశం శు క్రవారం స్థానిక దొడ్డికొమరయ్య భవనంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు రూ.2500 ఇస్తామని హామీనిచ్చి విస్మరించిందన్నారు. పింఛన్ల కోసం భర్తలు చనిపోయిన మహిళలు, వృద్ధులు ఎదురుచూస్తు న్నారన్నారు. సంక్షేమ పథకాలు పొందాలంటే రేషన్ కార్డు అవసరం కాబట్టి వెంటనే రేషన్ కార్డు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా 6 గ్యారంటీలు అమలు చేయలేదన్నారు. వెంటనే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు కొండా అనురాధ జిట్టా సరోజ, నిమ్మల పద్మ 5వ జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, జిల్లా కమిటీ సభ్యులు శీలం పద్మ, లక్ష్మి, సైదమ్మ పాల్గొన్నారు.

రైతులపై దాడికి నిరసన




నవతెలంగాణ-వేములపల్లి

పంజాబ్‌లో రైతుల నిరసనపై పోలీసుల అణిచివేతకు వ్యతిరేకంగా శుక్రవారం మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాల్వాయి రామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గతంలో రైతు సంఘాలకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా దొడ్డి దారిన సమీకృత మార్కెట్ చట్టాన్ని తెచ్చే ప్రయత్నంలో ఉందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయాన్ని అప్పజెప్పి ,విద్యుత్ రెగ్యులేటర్ బిల్లు తీసుకువచ్చి రైతుల మీద, సామాన్య ప్రజల మీద విద్యుత్ బారం మోపేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే వీటిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదురు శశిధర్ రెడ్డి, జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ పాదురు గోవర్ధన, నాయకులు చల్లబట్ల ప్రణీత్ రెడ్డి ,రెమడాల బిక్షం ,వడ్డగాని సైదులు, అని రెడ్డి శ్రీనివాసరెడ్డి, పెంటమల్ల సుకన్య జడ నారాయణ, అబ్దుల్లా పాల్గొన్నారు.

నకిరేకల్ : పంజాబ్ లో రైతుల నిరసనపై పోలీసుల అణిచివేతకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా శుక్రవారం అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ సెంటర్ లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎమ్.ఎస్ నాయకులు గండు నగేష్, కోటి, శంకర్, పవన్, రాములు, శాంతమ్మ, రాములమ్మ, సుధారాణి, అనెమ్మ, మల్లయ్య, లింగుస్వామి పాల్గొన్నారు.

విశ్వవసు నామ పంచాంగం ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మాస శివరాత్రి సందర్భంగా శుక్రవారం మాస కళ్యాణం పురోహితులు జిగురు లక్ష్మీనరసింహ మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ధూప దీప నైవేద్య అర్చక నియోజకవర్గ సమావేశంనిర్వహించారు.. ఈ సమావేశంలో విశ్వవసు నామ సంవత్సర పంచాంగాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధూప దీప నైవేద్య అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, గౌరవ అధ్యక్షులు జిగురు లక్ష్మీనరసింహమూర్తి, అధ్యక్షులు ఉప్పల భరద్వాజ శర్మ, ఆలయ చైర్మన్ ఉప్పల రమేష్, ధర్మకర్తలు, అర్చకులు పాల్గొన్నారు.

ఇండ్ల పట్టాలివ్వాలని ధర్నా

నవతెలంగాణ-క్లాక్‌టవర్



అర్హులకు ఇండ్ల పట్టాలివ్వాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పబ్బు వీరస్వామి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్జాలబావి సర్వేనెంబర్ 33లో అన్నేశ్వరమ్మ గుట్ట చుట్టూ రెండు సంవత్సరాల క్రితం గుడిసెలలో ఉంటూ జీవనం కొనసాగించారని తెలిపారు. అప్పటి తహసిల్దారు ఇండ్ల పట్టస్థలాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారన్నారు. వెంటనే వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనంతరం సూపరెంటెండెంట్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్‌కుమార్, లెనిన్, కెఎస్ రెడ్డి సుజాత, వీరన్న కౌసల్య లక్ష్మీ ,ధనలక్ష్మి పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో పారిశుద్ధ్య కార్మికులకు ఇన్సూరెన్స్

నవతెలంగాణ-నూతనకల్



మండల కేంద్ర(నూతనకల్) గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య తన సొంత ఖర్చులతో శుక్రవారం ఇన్సూరెన్స్ పత్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పారిశుద్ధ్య కార్మిక కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని 16 మంది కార్మికులకు మన గ్రోమోర్ ఐసిఐసిఐ ప్రమాద బీమా పథకంలో రెండు లక్షల ప్రమాద బీమా చెల్లించే విధంగా ప్రీమియం కూడా కట్టానని వీరికి సంవత్సరం వరకు రోడ్డు ప్రమాదం, పాముకాటు, విద్యుత్ షాకు పిడుగుపాటు, వంటి నాలుగు విధాల ప్రమాదాలు జరిగినట్లయితే మన గ్రోమోర్ సెంటర్ వారు స్వయంగా వారి కుటుంబ సభ్యులకు బీమా చెల్లించే విధంగా తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్చర్య కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ జిల్లా వర్క్ షాప్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరి



నేడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హైటెక్ బస్టాండ్ పక్కన గల టీఎస్ యుటీఎఫ్ ఆఫీస్‌లో జరుగు కేవీపీఎస్ జిల్లా వర్క్‌షాప్ జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి పిలుపునిచ్చారు. శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెల మాసంలో జరిగే మహానుభావుల జయంతుల సందర్భంగా జిల్లాలో నెలకొన్న కుల వివక్షకుల అసమానతలకు వ్యతిరేఖంగా పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అంబేద్కర్ జయంతి వాడ వాడలా జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిథులుగా కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు పడమటింటి నగేష్,యాకన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కేసులు తప్పవు

- మద్యం మత్తులో వాహనాలు తోలాడం అత్యంత ప్రమాదకరం
- రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు సిబ్బంది పని చేయాలి
- రోడ్డు ప్రమాదాల నివారణకోసమే జరిమానా: ఎస్పి కె.నరసింహా

నవతెలంగాణ-సూర్యాపేట



రోడ్డు భద్రత నియమ నిభందనలు ఉల్లంఘించే వానదారులపై కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పి కె నరసింహ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించి భద్రతా సామాగ్రి ఇండికేట్ రేడియం బెల్ట్, ట్రాఫిక్ లాఠీ (బ్యాటెన్), రేడియం స్టిక్కరింగ్ రోల్స్, డ్రంకన్ డ్రైవ్ తనిఖీ చేసే బ్రీత్ అనలైజర్ పరికరం, తదితర సామాగ్రిని సిబ్బందికి ఆయన అందజేసి మాట్లాడారు. వాహనాల తనిఖీ, ఎన్ఫోర్స్మెంట్ విధుల నిర్వహణ సమయంలో పోలీసు సిబ్బంది స్వీయ రక్షణ కలిగి ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమస్యలు ఉంటే అధికారులకు తెలపాలని కోరారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే అలాంటి వారిని పరీక్షించి కేసులు నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు సిబ్బంది ప్రణాళిక ప్రకారం పనిచేయాలని సూచించారు. రోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ ఎన్ఫోర్స్మెంట్ చేయడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. మోటార్ ట్రాన్స్పోర్ట్ చట్టం నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, నిభందనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. పోలీసు జరిమానాలు విధించేది ప్రజలను ఇబ్బందులకు గురి చేసే ఉద్దేశం కాదని కేవలం నిబంధనలు అమలు చేస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించడం కోసమే అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డియస్పి నరసింహ చారి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు,ఆర్ ఐ నారాయణ రాజు, నరసింహ, ఎస్ఐలు ట్రాఫిక్ సాయి రామ్, బాలునాయక్, మహేశ్వర్,ఐటి కోర్ ఆర్ ఎస్ ఐ రాజశేఖర్, ట్రాఫిక్ సిబ్బంది, చివ్వెంల, సూర్యాపేట టౌన్ సిబ్బంది ఉన్నారు.

హెూంగార్డ్ సిబ్బందికి ఆర్థిక చేయూత

జిల్లా హెూంగార్డ్ ఆర్గనైజేషన్ నందు పనిచేస్తూ అనారోగ్య కారణంగా వైద్య ఖర్చులు పెట్టుకున్న హెూంగార్డ్ సిబ్బంది కుటుంబాలకు సిబ్బంది సంక్షేమంలో భాగంగా మెడికల్ రియంబర్స్మెంట్ ఇచ్చి ఆర్థిక సాయం చేయడం జరుగుతుందని ఎస్పీ నరసింహ తెలిపారు. ఇద్దరు హెూంగార్డ్ సిబ్బందికి మెడికల్ రీయంబర్స్మెంట్ చెక్కులను ఈ సందర్భంగా ఆయన వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పి నరసింహ చారి, ఆర్ఐ నారాయణరాజు, నరసింహ ఆర్ఎస్ఐలు అశోక్, రాజశేఖర్, సాయిరాం పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లను పూర్తి చేయాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

ఈనెల 30న హుజూర్ నగర్‌లో జరిగే సీఎం పర్యటన ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టు వద్ద గల మోడల్ కాలనీ సమీపంలో ఏర్పాటు చేస్తున్న హెలిపాడ్ పనులను, బహిరంగ సభ నిర్వహించే రాజీవ్ ప్రాంగణం ఏర్పాటు పనులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పర్వదినాన ప్రారంభించనున్న సన్న బియ్యం పథకం జాతీయస్థాయిలో ఆదర్శవంతంగా నిలవనుం దన్నారు రాష్ట్రంలో 84 శాతం మంది లబ్ధిదారులకు ఈ పథకం ఎంతో మేలు చేస్తుంది అన్నారు. బహిరంగ సభకు తరలివచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఐ.జి సత్యనారాయణ, ఎస్పీ నరసింహ, ఏఎస్పీ నాగేశ్వరరావు, ఆర్డీవో శ్రీనివాసులు, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలో రాజీవ్ ప్రాంగణంలో జరిగే సన్న బియ్యం పంపిణీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానికంగా జరిగిన కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యం పంపిణీ ద్వారా పేదలకు లబ్ధి చేకూర్చే పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. హుజూర్ నగర్,కోదాడ నియోజకవర్గాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. అనంతరం కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ప్రసంగించారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, ఆదర్శ శ్రీనివాసరెడ్డి, కుక్కడపు మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై ఉపాధ్యాయుడు వినూత్న ప్రదర్శన

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్



మద్యానికి డ్రగ్స్‌కు బానిసలు అవుతున్న యువత చెడు మార్గాల నుండి దూరం కావాలని వినూత్న రీతిలో ఉపాధ్యాయుడు శుక్రవారం మండల పరిధిలో నెమ్మికల్ పశువుల సంతలో ప్రచారం నిర్వహించాడు. మాదకద్రవ్యాల కారణంగా విద్యావంతులు, మేధావులు సైతం బానిసలవుతున్నారని మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి సమాజానికి మేలు చేయాల్సిన యువత కీడు చేస్తుందని అందుకే మద్యాన్ని మానుకోవాలంటూ నల్లటి దుస్తులతో పుర్రె ఎముకలు ఉన్న దుస్తులను ధరించి ఓ మైకుతో ప్రచారం ప్రారంభించాడు. మద్యం ,మాదకద్రవ్యాల వలన జరిగే నష్టాలను కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తూ సంతలో ని వారందరికీ పంచారు. సూర్యాపేటకు చెందిన రాచకొండ ప్రభాకర్ మద్దిరాల మండలం గోరేంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా పనిచేస్తూ సమాజంలో తన వంతు బాధ్యతగా మద్యం, మారక ,ద్రవ్యాల బారిన పడకుండా ప్రచారం చేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఎంతో భవిష్యత్ ఉన్న యువకులు గ్రామాల్లో పట్టణాల్లోనూ గంజాయి, మద్యం, డ్రగ్స్కు, బానిసలుగా మారుతూ సమాజానికి చెడు చేస్తున్నారని వాటి నుండి దూరం కావాలనీ కోరారు. సంతలో తన మైకు ద్వారా మద్యం డ్రగ్స్ పై నినాదాలు చేస్తూ ప్రచారం నిర్వహించారు. పలువురు ప్రభాకర్ చేస్తున్న ప్రచారాన్ని అభినందించారు.

షేక్ జాస్మిన్‌కు నవోదయలో సీటు

నవతెలంగాణ-మునగాల



మండలంలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా ఖాజా బీ మనుమరాలు షేక్ జాస్మిన్ జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సీటు సంపాదించారు. విద్యార్థిని కోదాడ ఎలైట్ క్రియోటివ్ స్కూల్లో ఐదవ తరగతి వరకు చదువు కున్నారు. కుమార్తె నవోదయలో సీటు సంపాదించటంతో విద్యార్థిని తల్లిదండ్రులు షేక్ సలీం మీరా సంతోషం వ్యక్తం చేశారు. మనుమరాలును తాత అమ్మమ్మ షేక్ సైదా ఖాజాభీ ఆశీర్వదించారు. ఈసందర్భంగా స్కూల్ యాజమాన్యానికి విద్యార్థినీ కుటుంబ సభ్యులు కృత జ్ఞతలు తెలిపారు.

ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

నవతెలంగాణ-సూర్యాపేట

ఏసుక్రీస్తు బోధించిన బోధనలు ప్రపంచ మానవాళికి ఆచరణీయమని పాస్టర్ కస్తాల మత్తయ్య అన్నారు. శుక్రవారం స్థానిక షాలెము ప్రార్థన మందిరంలో మత్తేసు శార ఆధ్వర్యంలో నిర్వహించిన రెండవ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. శాంతి కరుణ ప్రేమ అనే సుగుణాలు ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని ఏసు క్రీస్తు బోధించాడన్నారు. షాలేము ప్రార్థన మందిరం రెండవ సంవత్సరం నిర్వహించుకోవడం అభినందనీయమని తెలిపారు. ఏసుక్రీస్తును నమ్మిన ఏ ఒక్క భక్తుడికి కష్టాలు రావని ప్రతి ఒక్కరి భారాన్ని భగవంతుడే మోస్తాడని పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి అబ్రహం జాషువా, మీసాల మథుస్ శ్యాంసుందర్, గిద్యున్, వల్దాస్ శివ, ఒగ్గు కోటయ్య, కొండ ఏరియా జాన్సన్ ప్రజలు పాల్గొన్నారు.

మజీద్ ఏ నూర్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తి మజీద్ ఏ నూర్ కమిటీని గురువారం రాత్రి ముస్లిములు షబీఏ ఖదర్ సందర్భంగా స్థానిక మసీదులో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండి జాన్ (విశ్రాంత ఉపాధ్యాయులు) ఉపాధ్యక్షుడిగా ఎస్కే లాలు, కోశాధికారిగా ఎస్కే అమీర్, జనరల్ సెక్రటరీగా ఎస్కే నజీర్, ఎండి అబ్దుల్, జాయింట్ సెక్రటరీగా ఎస్కే కరీం, కమిటీ సభ్యులుగా ఎస్కే ఆటలు పీరా ఎస్.కె మన్సూర్ అలీ. ఎస్కే యాకూబ్. ఎస్కే సిద్దిక్. ఎస్కే అజీమ్, మసీద్ అభివృద్ధి కమిటీ సభ్యులుగా ఎస్కే భాష, ఎస్కే అటల్ పీర, ఎస్ కే నజీర్‌లు మసీద్ మౌజన్‌గా అలీ సాబ్ ఎన్నికయ్యారు.

వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

నవతెలంగాణ-సూర్యాపేట



వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధంగా ఉందని దీన్ని బేషరతుగా ఉపసంహరించుకోవాలని మగ్ఫిరా మజీద్ ప్రెసిడెంట్, మౌలానా ముఫ్తీ అబ్దుల్ కాఫీ అస్రార్ నోమని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపు మేరకు శుక్రవారం స్థానిక మజీద్ వద్ద నల్ల రంగు రిబ్బన్ చేతికి ధరించి జుమా నమాజులకు హాజరైన ముస్లింలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన 'వక్ఫ్ సవరణ బిల్లుకు' నిరసనగా రంజాన్ పవిత్ర మాసం చివరి జుమా నమాజులకు నల్ల రిబ్బన్లు ధరించి , ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. రాజ్యాంగ విరుద్ధంగా ఉన్న బిల్లు ఇది సవరణ కాదని సేకరణ కోసం ప్రవేశ పెట్టిన బిల్లుగా ఉన్నదని విమర్శించారు.దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

రైతులపై దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

- రైతాంగం పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి
- రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి: ఎస్కేఎం

నవతెలంగాణ-సూర్యాపేట



రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా పంజాబ్, హర్యానా రాష్ట్రంలో శిబిరాలు ఏర్పాటు చేసుకొని నిరసన కార్యక్రమాలు చేస్తున్న రైతాంగంపై పోలీసులు కర్కశంగా దాడి చేసి రైతుల శిబిరాలను కూల్చి అక్రమ కేసులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం) జిల్లా కన్వీనర్‌లు మండారి డేవిడ్ కుమార్, ములకలపల్లి రాములు, వరికుప్పల వెంకన్న, బూర వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పంజాబ్, హర్యానా రాష్ట్రంలో రైతుల శిబిరాలను తొలగించి అక్రమ కేసులు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఎస్కేయం దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో శిబిరాలు ఏర్పాటు చేసుకొని పోరాటం చేస్తున్న రైతులపై పంజాబ్ రాష్ట్రంలో ఉన్న ఆమ్ ఆద్మీ ప్రభుత్వం రైతుల శిబిరాలను ధ్వంసం చేసి 600 మంది రైతులను అరెస్టు చేసి 300 పైగా మంది రైతులపై అక్రమ కేసులు పెట్టారని ప్రభుత్వం తక్షణమే రైతులపై పెట్టిన కేసులను వెంటనే వెనుక తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆమ్ ఆద్మీ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరించడం తగదన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలని దేశ రాజధాని ఢిల్లీలో ఏడాది పాటు ఆందోళన నిర్వహించడం మూలంగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెబుతూ 14 రాతపూర్వక హామీలు ఇచ్చిందన్నారు. హామీలు ఇచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం గోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించాలని లేనియెడల మరిన్ని పోరాటాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే యం జిల్లా నాయకులు షేక్ నజీర్, గంట నాగయ్య, వేల్పుల వెంకన్న, కు నుకుంట్ల సైదులు, ధనియాకుల శ్రీకాంత్, దాసరి శ్రీనివాస్, దేసోజు మధు, వీరబోయిన లింగయ్య, బోల్క పవన్, సుభాని పాల్గొన్నారు.

తాడువాయి సొసైటీలో భారీ అవినీతి !

- రూ.40 నుంచి రూ.50లక్షలు స్వాహా
- సీఈఓతో పాటు ఎస్ఏ సస్పెండ్

నవతెలంగాణ-మునగాల



మండలంలోని తాడువాయి సింగిల్‌విండోలో అవినీతి బాగోతాలు బయటపడుతున్నాయి. గత కొంత కాలంగా సీఈఓతో పాటు ఎస్ఏల అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. పలు రకాలుగా మోసాలకు పాల్పడుతున్న సీఈఓ రాచకొండ నాగేందర్‌ను, ఎస్ఎ పనస కోటయ్యను గురువారం సస్పెండ్ అయినట్లు తెలిసింది. ఈ మేరకు సొసైటీ పాలకవర్గం తీర్మానం చేసి విధుల నుంచి తొలగించినట్లు సమాచారం. గత కొన్ని సంవత్సరాలుగా రైతుల నుంచి వసూళ్లు చేసిన నగదును బ్యాంకులో జమ చేయకుండా సీఈఓతో పాటు ఎస్ఎ కాజేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అప్పులు చెల్లించిన రైతులు తిరిగి కొత్తరుణాల కోసం సొసైటీకి వెళ్లడంతో అసలు నిజాలు బయట పడ్డాయి. సీఈఓను నమ్మి అప్పు చెల్లించామని, తమకు రశీదు కూడా ఇచ్చాడని రైతులు తెలుపుతున్నారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాల కింద బ్యాంకు రైతులకు రుణాలు ఇచ్చింది. తిరిగి రైతుల నుంచి వసూలు చేసిన లక్షలాది రూపాయలు సీఈఓ స్వాహా చేసినట్లు ఆరోపణలున్నాయి. ఇంకా కాంప్లెక్స్ ఎరువుల అమ్మకాల్లో కూడా గోల్‌మాల్ జరిగింది. ఎరువులు గడ్డలు కట్టాయని, రైతులకు తక్కువ రేట్‌కు విక్రయించానని సొసైటీ పాలక వర్గానికి తప్పుడు సమాచారం ఇచ్చి సొమ్మును నొక్కేసినట్లు తేలింది. ఇంకా స్వీపరుగా కొనసాగవల్సిన ఒకరు తప్పుడు సర్టిఫికెట్‌తో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ విషయం జిల్లా అధికారులు దృష్టికి రావటంతో మూడు నెలల క్రితమే చర్యలు చేపట్టారు. సీఈఓ సుమారు రూ.40లక్షల వరకు కాజేసినట్లు బ్యాంకు అధికారుల లెక్కలు తేల్చినట్లు తెలిసింది. ప్రాథమికంగా వెంటనే కొంత నగదును బ్యాంకులో జమ చేయాలని ఆదేశించింది. కొన్ని రోజుల వ్యవధిలోనే ఈసీఓ రూ.18 లక్షల వరకు బ్యాంకులో చెల్లించినట్లు సమాచారం. మరో 20లక్షలు రుణ పడి వున్నట్లు సమాచారం. ఎస్ఎ కోటయ్య కూడా రైతుల నుంచి వసూలు చేసిన సొమ్ము బ్యాంకులో జమ చేయకుండా కాజేశాడని తెల్సింది. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

సీఈఓ, ఎస్ఎను సస్పెండ్ చేశాం: తొగరు సీతారాములు చైర్మెన్

తాడువాయి సొసైటీలో విధులు నిర్వర్తిస్తున్న సీఈఓ నాగేందర్‌ను, ఎస్ఎను గురువారం సస్పెండ్ చేశామని సొసైటీ చైర్మెన్ తొగరు సీతారాములు తెలిపారు. ఈ మేరకు సొసైటీ పాలక వర్గం తీర్మానం చేసిందన్నారు. తమ సొసైటీ పరధిలోని రైతులు అప్పుల కింద బాకీలు చెల్లిస్తే ఆ డబ్బును వారు కాజేశారని తెలిపారు. స్వల్ప కాలిక, దీర్ఘ కాలిక రుణాల కింద రైతులు జమ చేసిన సొమ్ము బ్యాంకులో జమ చేయలేదని చెప్పారు. ఈ విషయాన్ని బాధిత రైతులు తమ దృష్టికి తీసుకురావడంతో వారిని విధుల నుంచి తొలగించామని తెలిపారు.

ఉపాధి హామీ ఆడిట్లో తేలిన భారీ రికవరీలు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

పెనపహాడ్ మండలంలోని సోషల్ ఆడిట్‌లో భాగంగా 29 గ్రామపంచాయతీలగ్గాను 5,లేక 6, గ్రామపంచాయతీల మినహా మిగతా గ్రామపంచాయతీల చేసిన పనుల మెయింటినెన్స్ చేసే రిజిస్టర్లో వెన్ డోర్ అకౌంట్స్, లేబర్ బడ్జెట్ లలో అనేకమైన లోపభూయిష్టంగా ఉన్నందున వివిధ గ్రామాల చెల్లించవలసిన డబ్బులను రికవరీ గ్రామపంచాయతీల వారిగా, రికవరీ చేయవలసిన రూపాయలు అనాజిపురం రూ.3287, అనంతారం రూ.15022, చీదేల రూ.10786, చిన్న గారకుంటతండా రూ.16,506, చిన్న సీతారామ తండా రూ.150, ధర్మాపురం రూ.6502, దోసపాడు రూ.7152, దుబ్బ తండ రూ.24 818, ధూపాడు రూ.22056, గాజులమల్కాపురం రూ.1794, గూడెపుకొంటతండా రూ.16954, జల్మాల్‌కుంటతండా రూ.16984, లింగాల రూ.3300, మాచారం రూ.3000, మేఘ్యతండా రూ.2800, మహమ్మదాపురం రూ.3784, ముకుందాపురం రూ.2021, ఎన్ అన్నారం రూ.628, ఎన్ అన్నారం బ్రిడ్జి రూ.254, పెనపహాడ్ రూ.25304, పొట్లపాడు రూ.1434, రంగయ్యగూడెం రూ.3000, సింగారెడ్డిపాలెం రూ.3248, 3098, రూపాయలు ఇట్టి డబ్బులను గ్రామ పంచాయతీల వారీగా ప్రభుత్వానికి రికవరీ చెయ్యాలి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసే అధికారులు ఏపీవో, ఈసీ, టిఏ, పిఎస్, ఎఫ్ ఎ, తొందరగా రికవరీ చేసి ప్రభుత్వానికి అందించవలసిందిగా ఉపాధి హామీ, సామాజిక తనిఖీకి వచ్చిన, ప్రజలు కోరుకుంటున్నారు.

ఎంపీడీవో జె.వెంకటేశ్వరరావు వివరణ..

పెన్‌పహాడు మండల కేంద్రంలో 15వ ఉపాధి హామీ సామాజిక తనిఖీల్లో భాగంగా రికవరీ చేయవలసిన గ్రామ పంచాయతీలకు జిల్లా స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్వహించే రిజిస్టర్లో తప్పులు ఉన్నట్లయితే, వాస్తవాలు తెలుసుకొని, తప్పకుండా శాఖాపరమైన చర్యలు తీసుకొని అట్టి గ్రామపంచాయతీ బాధ్యుల నుండి తప్పకుండా రికవరీ చేస్తామని ఎంపీడీవో వివరణ ఇచ్చారు.

పరీక్షా కేంద్రాల్లో డీఈఓ తనిఖీ

నవతెలంగాణ-మునగాల



మండల కేంద్రంలో ని పదవతరగతి పరీక్షా కేంద్రాలను డిఇఓ అశోక్ కుమార్ సందర్శించారు.ఈ సందర్భంగా కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు ఏలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సూచించారు.మాస్ కాపీంగ్ లేకుండా చర్యలు చేపట్టాలన్నారు విద్యార్థులకు వేసవిలో మంచి నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.డిఇఓ వెంట తాహాసిల్దారు వలిగొండ ఆంజనేయులు,ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్,ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.

పొట్టకూటికొచ్చిన బాలికపై.. యజమాని లైంగికదాడికి యత్నం !

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



పొట్టకూటి కోసం ఇటుక బట్టిలో పనిచేసేందుకు వందల కిలోమీటర్ల దూరం ఒరిస్సా నుండి వచ్చిన మైనర్ బాలికను మద్యం మత్తులో ఇటుక బట్టి యజమాని అత్యాచార యత్నానికి పాల్పడిన ఘటన మండలంలోని పాత సూర్యాపేట గ్రామ శివారులో గల వెంగమాంబ బాలాజీ హాలో బ్రిక్స్ వద్ద జరిగిన ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. బుధవారం సాయంత్రం వెంగమాంబ బాలాజీ ఇటుక బట్టి యజమాని గోగినేని వెంకటరమణ మద్యం మత్తులో తన బట్టిలో పనిచేస్తున్న 15 ఏండ్ల బాలికను నీవు ఉత్సాహంగా పనిచేస్తున్నావు నీకు స్వీట్ ఇస్తానంటూ తన రూమ్‌లోకి పిలిపించాడు. బాలిక రూంలోకి వచ్చిన వెంటనే తలుపు పెట్టి లైంగికదాడికి యత్నించాడు. భయంతో కేకలు వేస్తూ తలుపులు తీసుకొని బాలిక బయటకు వచ్చింది. బాలిక తన కుటుంబ సభ్యులకు జరిగిన విషయం చెప్పింది. కుటుంబ సభ్యులు యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి ఏదో రకంగా నచ్చ జెప్పేందుకు ఇటుక బట్టి యజమాని ప్రయత్నించాడు. ఒక సందర్భం డబ్బులు ఎరచూపినా వినక పోవడంతో బెదిరింపులకు ప్రయత్నించినట్లు తెలిసింది. గురువారం సాయంత్రం బాలిక తల్లిదండ్రులు ఆత్మకూరు ఎస్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఘటన పట్ల వెంకటరమణపై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు తీసుకున్న ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ ఘటనా స్థలానికి చేరుకొని విచారించాడు. ఒరిస్సా నుండి పనిచేసేందుకు వచ్చిన కూలీలపై ఇలాంటి లైంగికదాడులు చేయడం బట్టి యజమానిపై చర్యలు తీసుకోవాలని విచారణలో చెప్పడంతో ఎస్సై వెంటనే ఉన్నతాధికారుల సూచన మేరకు వెంకటరమణపై పోక్సో, లేబర్ యాక్ట్, జువెయినల్, తదితర సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం బాధితురాలిని బరోసా సెంటర్‌కు తరలించి ఘటనపై వాంగ్మూలం తీసుకొని రికార్డు వాగ్మూలంను న్యాయమూర్తి ముందు సమర్పించనున్నట్లు తెలిపారు. నిందితుడు వెంకటరమణను శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు



సహకార సంఘం యొక్క అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బేతవోలు సహకార సంఘం చైర్మన్ బజ్జూరి రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బేతవోలు గ్రామంలో సహకారసంఘ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘానికి రైతులందరూ చేదోడు వాదోడుగా ఉంటూ దీర్ఘకాలిక స్వల్పకాలిక రుణాలను సకాలంలో చెల్లించి ప్రభుత్వం అందించే రాయితీలు పొందాలని అన్నారు. అంతకుముందు సంఘం సీఈవో ఎస్కే పాషా సంఘం యొక్క లావాదేవీలను చదివి సంఘ సభ్యులకు వివరంగా వివరించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ సంఘానికి వచ్చే యూరియా నాణ్యతగా లేదని గడ్డలు గడ్డలుగా ఉంటుందని దానిని పొలంలో చల్లుటకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ మండల నాయకులు వనపర్తి రామారావు మాట్లాడుతూ సహకార సంఘం బిల్డింగు పురాతన కాలంలో నిర్మించడం వలన వర్షాలు వచ్చినప్పుడు కురవడంతో సిబ్బంది నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి వివరించి త్వరలో నూతన బిల్డింగు నిర్మాణానికి కృషి చేయాలి అన్నారు రైతులందరూ కృషి చేసి సంఘాన్ని జిల్లా స్థాయి వరకు తీసుకపోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు బజ్జూరి సత్యనారాయణ రెడ్డి తాళ్లూరి ప్రసాదు పండ్ల శ్రీనివాసు నునావతు సోక్లా కాంపాటి గంగయ్య కుమ్మరి మరియమ్మ పాయల కృష్ణయ్య దొంగరి గోపాల సత్యనారాయణ సంఘం సిబ్బంది ఎస్డి నజీర్ ఎండి వాజిద్ అలీ బత్తిని కన్నయ్య బాలే బోయిన విజయ్ గునుగుంట్ల నాగరాజు భాను బత్తిని శీను రైతులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత సహకార సంఘం పునర్నిర్మాణానికి సహకరించాలి

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా చేనేత సహకార సంఘం శిథిలావస్థకు చేరుకుందని దీనిని పునాన్నిర్మాణానికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని సూర్యాపేట చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కడారి బిక్షం కోరారు. శుక్రవారం స్థానిక చేనేత సహకార సంఘం లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. చేనేత అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత అభయాహస్తం ,పొదుపునిధి, భద్రత భరోసా పథకాలు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ పథకాలు వర్తించాలంటే ప్రతి నేతన్నకు జియో టాకింగ్ వెంటనే అమలు చేసి ఈ పథకాలు వర్తించే విధంగా చూడాలని కోరారు. ఎప్పటిలాగే సమావేశం ఏర్పాటు చేసుకొని సభ్యుల సమక్షంలో లావాదేవీల గురించి చర్చించుకోవడం జరుగుతుందని వెల్లడించారు. నేతన్నల సమస్యలను తెలుసుకుని సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడడం జరుగుతుందని తెలిపారు. సంఘ సభ్యులను అందర్నీ కలుపుకొని ముందుకు పోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే శిధిలావస్థలో ఉన్న సహకార సంఘం పునర్నిర్మాణం చేసుకోవడం వల్ల మరమగ్గాలను ఏర్పాటు చేసుకోవడానికి వీలుగా ఉంటుందని వెల్లడించారు. ఇటీవల మాజీ మంత్రి, సూర్యాపేట ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డికి భవన పునర్నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ముశం వెంకట నారాయణ, గంజి సత్యవతి బాలేన మల్లయ్యనరసింహారావు అప్పం శ్రీనివాస్ రావు ,రాపోలు గిరీష్ కుమార్ ,గండూరి రమేష్ ,నాగుల శ్రీనివాస్ , ముశం హరి, యలగందుల సాయి నేత ,మోత్కూరి మధు యలగందుల లక్ష్మయ్య ,ఆంజనేయులు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
శనివారం | మార్చి 29, 2025 | www.navatelangana.com

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శుక్రవారం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పందుల కార్తీక్ గౌడ్, మొగుదాల ప్రదీప్, జనగాం నర్సింహ, మొగుదాల సత్తయ్య, మురరిశెట్టి వెంకటయ్య, ఏపూరి సతీష్, ఎండి అక్బర్ అలీ, కొండ శ్రీనివాస్, ఉప్పల నాగరాజు, కొండ శ్రీకాంత్, ఎస్ కే పాషా, కారోబర్ ముత్యాల చంద్రకాంత్, బైకని నరేందర్, చిలివేరు శంకర్, రెవనపల్లి బిక్షం, రావుల ఆటో అంజి పాల్గొన్నారు.



యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిస కావొద్దు

నవతెలంగాణ-భువనగిరి



యువత, విద్యార్థులు ఆన్‌లైన్ అక్రమ క్రికెట్ బెట్టింగ్ యాప్ లకు అలవాటు వడి అప్పుల పాలై జీవితాలు నాశనం చేసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు, సామజిక వేత్త, జెవైజీ ఫౌండేషన్ అధినేత జడల యశీల్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్లలో బెట్టింగ్‌కు పాల్పడి ఆన్లైన్ గేమ్స్ ఆడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చున్న భ్రమలో యువత విద్యార్థులు బెట్టింగ్ యాప్స్‌కి బానిసలుగా మారి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా పెట్టి తప్పుడు మార్గంలో పయనించకుండా జాగ్రత్త వహించాలని కోరారు. తల్లిదండ్రుల ఆశలు నిరాశ చేయొద్దన్నారు.

ఏప్రిల్ ఒకటి నుండి సన్నబియ్యం పంపిణీ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



ఏప్రిల్ నెల ఒకటవ తేదీ నుండి రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం జిల్లా పౌరసరఫరాల అధికారులకు ఉత్తర్వులు జారీ చేస్తామని రెవెన్యూ అదనపు కలెక్టర్ . వీరారెడ్డి అన్నారు. 2024-25 పంట సంవత్సరంలో సన్నరకం ధాన్యం క్వింటాల్ ఒక్కంటికి కనీస మద్దతుధరకు అదనంగా రూ.500 చొప్పున బోనస్ చెల్లించిన ప్రభుత్వం ఇపుడు ఏప్రిల్ 2025 నుండి రేషన్ షాపులలో కచ్చితంగా సన్నబియ్యం మాత్రమే పంపిణీ చేయుటకు మార్గదర్శకాలు జారీ చేసియున్నారని తెలిపారు. ఇందుకు సంబందించి జిల్లాలో 2,03,193 ఆహార భద్రతకార్డులు ఉండగా వాటిలో 6,37,964 లబ్దిదారులు, 13,711 అంత్యోదయ ఆహార భద్రత కార్డులు ఉండగా వాటిలో 38,224 లబ్దిదారులు ఉన్నారన్నారు. మొత్తం 2,16,904 రేషన్ కార్డులు ఉండగా, వాటిలో 6,76,188 లబ్దిదారులు ఉన్నారన్నారు. అందుకు గాను ఏప్రిల్ మాసానికి 4307.669 మెట్రిక్ టన్నుల కేటాయింపు చేశామన్నారు.

రాజీవ్ యువ వికాస్ పథకంలో దరఖాస్తు చేసుకోవచ్చు

- జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి నర్సింహారావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

2024-25 సంవత్సరమునకు గాను ఎకనామికల్ రిహాబిలిటేషన్ పథకంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి వికలాంగులు రాజీవ్ యువ వికాస్ పథకంలో కూడా దరఖాస్తు చేసుకొవచ్చునని జిల్లా సంక్షేమ మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ అధికారి నరసింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని వికలాంగులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జై బాబు.. జై భీమ్.. జై సమ్మిదాన్

నవతెలంగాణ-భువనగిరి

జై బాబు.. జై భీమ్.. జై సమ్మిదాన్ కార్యక్రమాన్ని పట్టణంలోని షాదీఖానాలో శుక్రవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జై బాబు, జై భీమ్, జై సమ్మిదాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి బుద్ద సంధ్యరెడ్డి మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్రం నుండి నేటి వరకు జరుగుతున్న రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని నేడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ పెద్దలైన నరేంద్రమోడీ, అమిత్‌షాలు కాంగ్రెస్‌కు వ్యతిరేకమైన కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ దేశం వెనకబడడానికి కారణమే కాంగ్రెస్ అని చెప్పి చెబుతూ రాజ్యాంగాన్ని మార్చాలని సంకల్పంతో మనువాదులు ఉన్నారన్నారు. అయన జై బాబు అంటే ఈ దేశ స్వాతంత్ర్య సమరంలో మహాత్మాగాంధీ ఏ రకమైన పాత్ర వహించారన్నారు. ఈ దేశంలో 200 సంవత్సరాల పాటు నిరంకుశంగా పరిపాలించిన బ్రిటిష్ వారిని ఈ దేశం నుండి అహింసా పద్ధతిలో ఉద్యమం చేసి ఈ దేశానికి స్వాతంత్రం సాధించిన మహాత్మా గాంధీ గురించి అవాక్కులు, చవాకులు మాట్లాడుతూ ఈ గాంధీ ఈ దేశానికి ఏం చేశారు అని చెప్పి సావర్కర్ సిద్ధాంతంలో పనిచేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ మనువాదులు మహాత్మా గాంధీని చిన్నగా చేస్తూ మాట్లాడుతూ మహాత్మా గాంధీ వల్ల ఈ దేశానికి చాలా నష్టం జరిగిందని చెప్పి విద్యార్థులకు యువకులకు సమావేశాలు పెట్టి చెప్పి గాంధీ అంటే ఈ దేశ వ్యతిరేకి అని చెప్పి బ్రీడ్ చేయాలనే ఆలోచనతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, టీపీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, బెండ శ్రీకాంత్, పిట్టల బాలరాజు, పడిగెల ప్రదీప్, జిట్ట వేణుగోపాల్‌రెడ్డి, వెంకట్‌నాయక్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కావ్య, స్వాతి, శిరీష, భువనగిరి వెంకటరమణ, గుర్రాల శ్రీనివాస్, ఎండి సలావుద్దీన్ పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వచ్చేనెల ఏప్రిల్ 12న నుంచి వలిగొండ మండలం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నుండి విద్యార్థి, యువజన విభాగం ఆధ్వర్యంలో పాదయాత్ర విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ యూత్ విభాగం రాష్ట్ర నాయకులు వల్లమల్ల కృష్ణ, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్‌గౌడ్, కదారి స్వామి యాదవ్, శిగ వెంకటేష్‌గౌడ్, నాగారం ప్రశాంత్ కోరారు. శుక్రవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో విద్యార్థి యువజన నాయకులతో సమావేశానికి అధ్యక్షతన బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ఒగ్గు శివకుమార్. యూత్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షులు గూడూరు శేఖర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 27 వరంగల్‌లో జరిగే బీఆర్‌ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభ విజయవంతం కావాలని కోరారు. కేసీఆర్ మూడోసారి సీఎం కావాలని కోరుకుంటూ వేములకొండ గుట్ట నుండి యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి పాదాల వరకు ఏప్రిల్ 12 నుంచి 15వ తేదీ వరకు జరిగేపాదయాత్రకు ప్రారంభకులు మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్, ఆ పార్టీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్, యూత్ వింగ్ నాయకులు అంకెర మురళి, మట్ట ధనుంజయ్యగౌడ్, ఎండి మున్నా, కంకల మహేష్, ఏర్పుల అరవింద్, పచ్చిమట్లవంశీగౌడ్, నక్క సందీప్, ఉంగరి నాని, రామకృష్ణ పాల్గొన్నారు.



యూనిక్ డిసెబిలిటి ఐడీ కార్డ్స్‌ను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి

యూనిక్ డిసెబిలిటి ఐడి కార్డ్సను (యుడిఐడి) జిల్లాలోని ప్రతి వికలాంగుడు వినియోగించుకోవాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్ర ఆస్పత్రి భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శ్రీకారం చుట్టిన కార్డుల జారీ కేంద్రంను కలెక్టర్ హనుమంత రావు ప్రారంభించి మాట్లాడారు. మన జిల్లాలో 19250 మంది యుడిఐడి కార్డులు సదరం సర్టిఫికెట్ కలిగిన వికలాంగులు ఉన్నారన్నారు. ఇంకెవరైనా స్లాట్ బుక్ చేసుకోవడానికి ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. కొత్తగా సదరం సర్టిఫికెట్ అర్హత పొందిన వారికి నిరంతరం జారీ చేయబడుతుందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. యుడిఐడి కార్డు భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జారీ చేస్తున్నారని ఈ కార్డు పొందిన వారికి దేశంలో అన్ని విధాలుగా కార్డు ఉపయోగపడుతుందన్నారు. అనంతరం స్లాట్ బుక్ చేసుకున్న 5 మంది వికలాంగులకు డాక్టర్లు నిర్ధారణ చేసి యుడిఐడి సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయడం జరిగిందని, వారికి వికలాంగుల శాతం ననుసరించి యుడిఐడి కార్డులు పోస్టు ద్వారా పంపించబడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజారాం, చిన్న నాయక్, డిప్యూటీ ఎంఎస్ డాక్టర్ కిరణ్, ఆర్ఎంఓ శ్రీనివాస్, డాక్టర్ పంజూనాయక్, డాక్టర్ శంకర్, డాక్టర్ రాజలింగం, డాక్టర్ రమేష్, డాక్టర్ బాలాజీ, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజలకు ప్రభుత్వమిచ్చిన హామీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

ఎన్నికలకు ముందు రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని సిరిపురం గ్రామంలో ఆ పార్టీ మండల సమగ్రాభివృద్ధి కోసం నిర్వహించిన ప్రజా చైతన్య పాదయాత్ర





సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి అమలు చేయడంలో విఫలమవుతుందని విమర్శించారు. అర్హులైన పేదలకు రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించాలని, లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ తహసీల్దార్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చినంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావని, వాటి పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమ కార్యచరణ కొనసాగుతూనే ఉండాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రామన్నపేట శాసనసభ నియోజకవర్గం కావాలంటే పోరాటం చేయాల్సిందేనని, దీనికోసం పార్టీ సారుద్యంలో అన్ని పార్టీలను ఏకం చేసి ఉద్యమించే బాధ్యత తీసుకోవాలన్నారు. అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించలేదని, అది కూడా కార్యాచరణలో పెట్టుకోవాలన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో కాలువలకు రూ.200 కోట్లు మాత్రమే కేటాయించారని, ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి, పునాది గాని కాలువ, ఇతర జిల్లాల్లోని సాగునీటి కాలువలకు ఈ నిధులు ఎలా సరిపోతాయని, ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు ఆలోచించాలని కోరారు. తమ పార్టీ పోరాట ఫలితంగానే మండలంలో అన్ని సాధించు కున్నామని, సబ్‌కోర్టు సాధనలో, అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును అడ్డుకోవడంలో పార్టీ పాత్ర గొప్పదన్నారు. రామన్నపేట చరిత్రలో సీపీఐ(ఎం) చేసిన పాదయాత్ర అపూర్వ ఘట్టమని ఈ సందర్భంగా పాదయాత్ర బృందాన్ని ఆయన అభినందించారు. భోగారం గ్రామం నుండి రామన్నపేట పట్టణంలో పాదయాత్ర బృందం ర్యాలీ నిర్వహించి అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రం లాల్‌బహదూర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, పాదయాత్ర సారధి జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయినిఆనంద్, కందుల హనుమంతు, గన్నేబోయిన విజయభాస్కర్, బొడిగేరజిత, వేముల సైదులు, మేడిగణేష్, కొమ్ముఅంజమ్మ, శానగొండ రాము, జిల్లా కమిటీ సభ్యులు వనం



ఉపేందర్, బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నగేష్, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, నీల ఐలయ్య, సిరిపురం శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విచ్ఛిన్నకర పాలన కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

నవతెలంగాణ-రామన్నపేట

దేశంలో విచ్ఛిన్నకర కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వంపై గ్రామీణ ప్రజలు ఉద్యమించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ పిలుపునిచ్చారు. గురువారం రాత్రి వెల్లంకి గ్రామంలో రామన్నపేట మండల సమగ్ర అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారంకోసం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ శక్తులను అడ్డం పెట్టుకొని అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వం ఉత్తరాది దక్షిణాది రాష్ట్రాలను వేరు చేసి బీజేపీ ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వాల నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందన్నారు. డిలిమిటేషన్‌లో భాగంగా పార్లమెంటు సీట్లలో దక్షిణాదికి అన్యాయం చేస్తూ రాష్ట్రాల్లో బీజేపీ ప్రభావితం ఉన్న ప్రాంతాల్లో సీట్లను పెంచుకోవడం విచ్ఛిన్నకరపాలని అన్నారు. భాష పేరుతో బలవంతంగా ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాను అమలు చేస్తూ ప్రజల్లో మత భావాలను పెంచి పోషిస్తుందన్నారు. ఆకలి, పేదరికం, అసమానతలపై పోరాడకుండా ప్రజలపై నిర్బంధాలు మోపుతుందన్నారు. రైతుకు గిట్టుబాటు ధర కల్పించకుండా, వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ చట్టాలను తీసుకొచ్చి కార్పొరేట్లకు దేశీయ వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టేందుకు కుట్ర చేస్తుందరన్నారు. గ్రామీణ స్థాయిలో ప్రజలందరూ అర్థం చేసుకొని ప్రమాదాన్ని పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కార్యదర్శివర్గ సభ్యులు బోయిన ఆనంద్, కందుల హనుమంతు, గన్నబోయిన విజయభాస్కర్, గొరిగి స్వాములు, వేముల సైదులు, మేడి గణేష్, రజిత, కొమ్ము అంజమ్మ, శానకొండ రాము, కార్యదర్శి ఆవనగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను పరిష్కరించాలని, సాగు నీరందించాలని ధర్నా

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

సాగునీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు వృద్ధాప్య, వింతతువు, వికలాంగుల పింఛన్లు ఇవ్వాలని కోరారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటే పథకాలను అమలు చేయాలన్నారు. నారాయణపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి నష్టపోయిన వరి రైతులకు ఎకరాకు రూ.30 వేలు నష్టపరిహారం అందజేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ సభల ద్వారా అర్హులైన గ్రామ లబ్దిదారులకు అందించాలన్నారు. ఆయా గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, మురికి కాలువలు వెంటనే



చౌటుప్పల

పూర్తి చేయాలన్నారు. లింకురోడ్లను రోడ్లను బీటీరోడ్లుగా నిర్మించాలన్నారు. గిరిజన తండాలకు, మారుమూల గ్రామాలకు ఆర్టీసీ బస్సు నడిపించాలన్నారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో వర్తింపజేయాలన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసచారి, సీనియర్ నాయకులు దోనూరు నర్సిరెడ్డి, సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, దొంతగోని పెద్దులు, తుమ్మల నర్సిరెడ్డి, మండల కార్యదర్శి దొడ యాదిరెడ్డి, పిట్ట రాములు, తుమ్మల శ్రీనివాస్‌రెడ్డి, చింతకాయల నరసింహ, జనిగల నరసింహ, భిక్షపతి, కుక్కుడాల మంగమ్మ, వెలిజాల గోపిక, చాడ నరసింహ, చెరుకుపల్లి నరసింహ, ఉడుత గాలయ, సుదర్శనచారి, అమరేందర్ పాల్గొన్నారు. ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బునాది గానికాల్వా నిర్మాణ పనులకు నిధులు కేటాయించినట్లు ప్రకటన చేసిన, ఇప్పటికి పనులు ప్రారంభించలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పైళ్లరాంరెడ్డి, కురిమేటి యాదయ్య మెతుకు అంజయ్య, బండి రవి, వెండి యాదగిరి, పాటి శ్రీనివాసరెడ్డి, పిట్టలచంద్రయ్య, దడిపల్లిసైదులు, గుండు లక్ష్మి, సహారా, సావిత్రి, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలి

మోత్కూర్: గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెంచిన పింఛన్లను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై మోత్కూర్ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటి తహసీల్దార్ ఉపేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, మురికి కాల్వలు లాంటి అనేక సమస్యలతో ప్రజలు



మోత్కూరులో..

ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్ఐ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం, పార్టీ డివిజన్ నాయకులు రచ్చ గోవర్ధన్, మండల నాయకులు తుమ్మల సత్యనారాయణరెడ్డి, రాచమల్ల సత్తయ్య, మరిపల్లి మల్లయ్య శ్రీశైలం, తుమ్మలగూడెం గీత, కొండ నరసమ్మ, ఎరుకల చంద్రకళ, మేకల కల్లమ్మ, ఎట్టమ్మ, లక్ష్మీ, భాషని ఐలయ్య చినకాల భిక్షం, ఏపూరి బుగ్గ రాములు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం మరిచిన రాష్ట్ర ప్రభుత్వం

ఆత్మకూర్‌ఎం: రాష్ట్రంలో ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి, కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నెల రోజులుగా మండలవ్యాప్తంగా ప్రజాసమస్యలపై పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రేషన్ కార్డులు, పెన్షన్లు, సామూహిక సమస్యలైనా బ్రిడ్జిలు, రోడ్లు, డ్రయినేజీ, సాగు, తాగునీటికి ఉపయోగపడే చిన్నాపెద్ద నీటి కాలువలు నిర్మాణం చేసి సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలలు గడుస్తున్న నేటికీ ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. మండలానికి సాగునీరు అందించే అందుకోసంఅసంపూర్తిగా ఉన్న బునాదిగాని కాలువ నిర్మాణం కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించి కాల్వ పనులు పూర్తిచేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. మండలంలో ఎండిన వరిపంటలకు ఎకరానికి రూ.30వేల పరిహారం రైతులకిచ్చి ఆదుకోవాలని కోరారు. అనంతరం మండల వ్యాప్తంగా ఉన్న



ఆత్మకూర్‌ఎంలో..

ధర్మయ్య, అవ్వారు రామేశ్వరి, జానీ, పర్నె ధర్మారెడ్డి, ఉప్మాగుల శ్రీను, బొడ్డు అంజిరెడ్డి, భావండపల్లి స్వామి, బొడ్డు రాజు, ఆనంద్, ఐలమ్మ మల్లేశ్, కృష్ణ, జంగమ్మ అండాలు, రమేష్, ఈదమ్మ పాల్గొన్నారు.

చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఇంటి పన్నులు తగ్గించాలి

చౌటుప్పల్‌రూరల్: చౌటుప్పల్ మున్సిపాలిటీలో పేరుకుపోయిన ప్రజాసమస్యలను తక్షణమే పరిష్కరించాలని గోశిక కరుణాకర్ తెలిపారు. ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఎక్కడలేని విధంగా గత పాలకవర్గం ఇంటి పన్నులు పెంచిందన్నారు. పట్టణంలో నిరుపేదలైన ప్రజలకు తక్షణమే రేషన్ కార్డులు ఇండ్ల స్థలాలు ఇండ్లు పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తంగడపల్లి రోడ్డులో ఫారెస్ట్ కార్యాలయంలో నిర్మిస్తున్న నూతన మోడల్



బీబీనగర్‌లో..

మార్కెట్‌ను తక్షణమే పూర్తి చేసి చిరు వ్యాపారస్తులకు ఇవ్వాలని తెలిపారు. చౌటుప్పల్ పెద్ద చెరువును నింపి సుందరీకరణ చేయాలని కోరారు. చౌటుప్పల్ డివిజన్ డివిజన్ కేంద్రమైన చౌటుప్పల్ లో గత ప్రభుత్వం డిగ్రీ కాలేజీ నిర్మిస్తానని హామీ ఇచ్చి గాలికి వదిలేసిందని విమర్శించారు. నత్తనడకన సాగుతున్న ఇండోర్ స్టేడియాన్ని పూర్తి చేసి పట్టణ ప్రజలకు అందుకోవాలని కోరారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలలో నూతన శ్మశానవాటికలను ఏర్పాటు చేయాలని కోరారు. కబ్జాకు గురవుతున్న అంగడి స్థలాన్ని మున్సిపాలిటీ అధికారులు కాపాడాలని కోరారు. తాగునీరుకు మున్సిపాలిటీ ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్న సందర్భంలో గతంలో దివిస్ నెలకొల్పిన వాటర్ ప్లాంట్లను పున ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గాంధీ పార్క్‌ను సుందరీకరణ చేసి సులబ్ కాంప్లెక్స్ నిర్మించాలని, జాతీయ రహదారులపై అనేక ప్రమాదాలు జరుగుతున్న చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న కొండూరు రోడ్డు వలిగొండ రోడ్డులను డబుల్ రోడ్డు గా విస్తరించాలని ప్రభుత్వాన్ని విన్నవించారు. ప్లాట్ల క్రమబద్ధీకరణపై వసూలు చేస్తున్న టాక్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హైవే విస్తరణలో భాగంగా రోడ్డుకు రెండు వైపులా వేస్తున్న సర్వీస్ రోడ్డుకు అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మించాలని కోరారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి.పాషా, రాగిరి కిష్టయ్య, దండా అరుణ్‌కుమార్, గోపనగోని లక్ష్మణ్, బత్తుల దాసు, బాతరాజు దశరథ, ఆకుల

స్థానిక సమస్యలను పరిష్కరించాలని ధర్నా

బీబీనగర్ : మండలంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, తోపాటు రెట్టింపు పెన్షన్, ప్రతినెలా ప్రతి మహిళకు రు.2500 అలాగే ఇంటర్ పైబడిన విద్యార్థులకు స్కూటీలు, రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీబీనగర్ లో ఆస్తి పన్ను చెల్లించిన కానీ అట్టి ఆస్తి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరారు. వీజీపీ వెంచర్‌లో గ్రామపంచాయతీకి సంబంధించిన నాలుగెకరాల స్థలాన్ని విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 8 ఏండ్లుగా ఆగిపోయిన రుద్ర వెళ్లి-జూలూరు మధ్య మూసీ బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. బీబీనగర్ చెరువులోకి డ్రయినేజీ వాటర్ వదలకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రాఘవపురం



సంస్థాన్‌నారాయణపురంలో..

నుండి ఎర్రబెట్టి తండ వరకు బీటీరోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. వెంకిర్యాల నుండి రాఘవాపురం వెళ్లే రోడ్డులో మూసికాల్వ పై ఉన్న కల్వర్టు ను మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఎయిమ్స్ హాస్పిటల్‌లో ఉద్యోగ నియామకాల్లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్, మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు పొట్ట యాదమ్మ, మండల కమిటీ సభ్యులు రేసు రామచంద్రారెడ్డి, మాదారం శివకుమార్, నాయకులు పంజల జంగయ్య, కుమ్మరి రాజు, యాదగిరి, శ్రీనివాస్, గణేష్, శ్రీశైలం, ఎట్టయ్య సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచడమే కాంగ్రెస్ లక్ష్యం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచడమే కాంగ్రెస్ లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జై బాబు, జైభీం, జై సంవిధాన్ ఆలేరు నియోజకవర్గ ప్రోగ్రాం ఇన్‌చార్జి బొజ్జ సంధ్యరెడ్డి అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో జైబాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యంగా ఏఐసీసీ పిలుపుమేరకు నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ అణగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్‌షా అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ



కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ సభ్యులచే జై బాబు.. జై భీమ్ ..జై సంవిధాన్‌లోని ముఖ్యమైన అంశాల కట్టుబడి ఉంటామని ప్రమాణం చేయించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

చందుపట్ల పీఏసీఎస్ వార్షిక మహాజన సభ సమావేశం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామంలో శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చందుపట్ల సంఘ వార్షిక మహాజన సభ సమావేశం పీఏసీఎస్ చైర్మెన్ మందడి లక్ష్మీ నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సంఘంలో అప్పులు పొందిన సభ్యులు సకాలంలో వడ్డీలు చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని, సంఘం అభివృద్ధికి సహకరించాలని మహాసభ సభ్యులందరూ తీర్మానించారు. సంఘం తరపున నూతన పెట్రోల్ బంక్ రిటైల్ నడుపుతున్నందున మహాసభ సభ్యులందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సభ్యులు బల్గూరి మధుసూదన్‌రెడ్డి, సుబ్బురు మహేందర్, పల్లెర్ల స్వామి, అంగడిబాలమ్మ, గంధమల్ల వెంకటేశ్వర్లు, తోటకూరి శంకరయ్య, చింతల వెంకట్ రెడ్డి, నల్ల లక్ష్మీ, బూర్గు సౌజన్య, పెద్దింటి మల్లారెడ్డి, భువనగిరి సావిత్రమ్మ, సంఘం సీఈఓ నల్లమాస రాములు, సంఘ సిబ్బంది, రైతు సభ్యులు పాల్గొన్నారు.



రుణమాఫీ చేయాలని రైతుల నిరసన

ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అర్హులైన రైతులకు ఇప్పటివరకు చందుపట్ల సొసైటీలో రుణమాఫీ చేయలేదని ఆరోపిస్తూ చందుపట్ల సొసైటీ కార్యాలయం ముందు శుక్రవారం రైతులు నిరసన చేపట్టారు. చందుపట్ల పీఏసీఎస్‌లో మొత్తం 2,989 మంది రైతులు రుణమాఫీకి అర్హులుండగా, కాంగ్రెస్ సర్కారు అన్ని విడుతల్లో కలిపి 1140 మంది రైతులకు రూ.8, 74 కోట్లు మాత్రమే రుణమాఫీ చేసిందని, మరో 34 కోట్ల 16 లక్షల 55 వేల 199 రుపాయలు 1149 మంది రైతులకు అర్హులైన రైతులకు రుణమాఫీ కాలేదనారు. మొత్తంగా చూసుకుంటే సహకార సంఘాల్లో రుణమాఫీ జరిగిన రైతులు 20 శాతం మాత్రమే ఉన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ లు స్పందించి , 2989 మంది రైతులకు రుణమాఫీ చేసి, రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.

పలువురు కుటుంబాలకు పరామర్శ



నవ తెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చెరుకు సతీష్ తండ్రి చెరుకు శ్రీరాములు అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మండలంలోని మర్రూరు గ్రామానికి చెందిన నర్సింగ్ శేఖర్ మృతదేహాన్ని, ఇటీవల మృతి చెందిన ఎస్. కే. మస్తాన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

బెట్టింగ్ యాప్‌లకు యువత దూరంగా ఉండాలి

బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్



నవతెలంగాణ-మర్రిగూడ

యువత బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉండాలని, బెట్టింగ్‌ల వలన తమకే కాక తమను నమ్ముకున్న కుటుంబాలకు తీవ్ర నష్టం చేకూరుతుందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ అన్నారు.శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ బెట్టింగులను రద్దు చేసేందుకు,తగు చర్యలకు పార్టీలకతీతంగా ఏకం కావాలని తెలిపారు.బెట్టింగ్ యాప్‌ల వలన నష్టాలను తెలిపేందుకు త్వరలో యువకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.యువత బెట్టింగ్‌యాప్‌ల ద్వారా తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

పెండింగ్‌లోనే ప్రభుత్వ కార్యాలయం పన్ను

- పన్ను చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తున్న కార్యాలయం ఉన్నతాధికారులు
- రూ.లక్షల్లో పేరుకుపోయిన బకాయిలు
- కలెక్టర్, అదనపు కలెక్టర్ స్పందిస్తే వస్తాయంటున్న కమిషనర్లు

నవతెలంగాణ-భువనగిరి

ప్రజల నుంచి ముక్కుపిండి పన్నులు వసూలు చేసే అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల నుంచి మున్సిపాలిటీలకు వచ్చే ఆస్తిపన్ను బకాయిలపై మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారుఏండ్లకేండ్లు రూ.కోట్లలో పేరుకుపోతున్నా, సేకరించడంలో విఫలమవుతున్నారు. ఫలితంగా చెల్లించాల్సిన అసలు పన్నుకు వడ్డీ కలిపి రెట్టింపు అవుతోంది. మున్సిపల్ అధికారులు ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ఆస్తిపన్ను వసూలుపై దృష్టి సారించకపోవడంతో వసూలు కావడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

బకాయిలు రూ.లక్షల్లో

ప్రతి ఏడాది పన్ను చెల్లించకపోవడంతో కొన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆస్తి పన్ను బకాయిలు రూ. లక్షల్లో పేరుకుపోతున్నాయి. ఆయా కార్యాలయాల నిర్వహణకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల నుంచి పన్ను చెల్లించే వెసులుబాటు ఉన్నా అధికారులు చెల్లించడానికి విముఖత చూపుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో మున్సిపాలిటీకి న్యాయబద్ధంగా రావాల్సిన ఆస్తి పన్ను రాకపోవడంతో అవుట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలు, విద్యుత్ బిల్లుల చెల్లింపులు ఇబ్బందికరంగా మారాయి. ఆస్తి పన్ను వసూలు కోసం ప్రతి ప్రభుత్వ కార్యాలయ అధికారికి నోటీసు ఇవ్వడంతోపాటు విషయాన్ని కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దష్టికి తీసుకుపోతే మొత్తం పన్ను వసూలయ్యే అవకాశం ఉంది. కానీ అధికారులు పన్ను వసూలును సీరియస్‌గా తీసుకోవడం లేదనే విమర్శలున్నాయి. పేరుకపోయిన బకాయిలు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ కార్యాలయం పన్ను బకాయి రూ. 2.14 కోట్లు డిమాండ్ ఉండగా రూ.7.19 లక్షలు మాత్రమే వసూళ్లు కాగా 2.06 కోట్లు వసూళ్లు చేయాల్సి ఉంది. ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో కార్యాలయం డిమాండ్ రూ.17.79 లక్షలు ఉండగా రూ. 1.85లక్షలు వసూళ్లు చేయ్యగా 15.94లక్షలు వసూళ్ల చేయాల్సి ఉంది. మోత్కుర్ మున్సిపాలిటీ పరిధిలో రూ. 27.64లక్షలు ఉండగా రూ. 9.16లక్షలు వసులు కాగా రూ.18.47లక్షలు పెండింగ్‌లో ఉంది. చౌటుప్పుల్ మున్సిపాలిటీలో రూ.13.99లక్షలు డిమాండ్ ఉండగా రూ. 4.04లక్షలు వసూళ్లు కాగా రూ.9.95 లక్షలు వసులు చేయాల్సి ఉంది. పోచంపల్లి మున్సిపాలిటీలో ప్రభుత్వ కార్యాలయంలో పెడింగ్ బకాయిలు రూ.86లక్షలు ఉండగా రూ.56లక్షలు వసూలు చేశారు. రూ.34లక్షలు వసూళు చేయాల్సి ఉంది.యాదగిరిగుట్ట పరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల పన్ను రూ.60.37లక్షలు ఉంది. మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి పన్ను సేకరించలేదు. ఇవన్నీ ఈ ఒక్క ఆర్థిక సంవత్సరానికి కాదు.. ఏండ్లకు ఏండ్లుగా కట్టకుండా బకాయిలు పేరుకపోయాయి.

నోటీసులు ఇచ్చినా స్పందించడం లేదు: జి.రామలింగం. మున్సిపల్ కమిషనర్

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో 64 కార్యాయలకు రెండుసార్లు నోటీసులు జారీ చేశాం.ఎలాంటి స్పందనా లేదు. ఆయా కార్యాలయాం ఉన్నతాధికారులు అనుకుంటే కట్టేందుకు వెసులుబాటు ఉంది. రెండు మూడు రోజులలో పన్ను చెల్లించని పక్షంలో జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.మొండి బకాయిలు ఎప్పటికైనా ప్రమాదకరమే. ప్రభుత్వ కార్యాలయం బకాయిలు చెల్లించేందుకు వస్తే 90 శాతం రాయితీ సైతం వీరికి వర్తింపజేయడం కోసం చర్యలు తీసుకుంటున్నాం.

పెండింగ్ పీఆర్‌సీ, డీఏల సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పెన్షనర్ల పీఆర్సీ, డీఏ పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు చెన్న సోమయ్య అన్నారు. శుక్రవారం పెన్షనర్ల కార్యాలయంలో జరిగిన సామూహిక జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వానికి పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని ఎన్ని విజ్ఞాపన పత్రాలు సమర్పించిన ఆర్థిక పరిస్థితి బాగాలేదనే నెపంతో సమస్యను దాటవేస్తున్నారని ఆరోపించారు. పిఆర్‌సి పెండింగ్‌లో ఉన్న డిఏలు తదితర సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదన్నారు. పెన్షనర్ల సమస్యలు పలువురు మంత్రుల దృష్టికి కూడా తీసుకొచ్చినట్టు తెలిపారు. పెన్షనర్ల సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉండటం గర్వకారణం అన్నారు. మార్చి నెలలో జన్మించిన వారికి, రాష్ట్ర స్థాయిలో క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలను సత్కరించారు. ఇన్వర్టర్ కావలసిన రూ.22,222 ఇచ్చిన పెన్షనర్ రాధా దుర్గ, మూర్తి దంపతులను, ఈ నెల భోజన వసతి కల్పించిన విజయ మేరీ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేరేడు చర్ల సంఘం అధ్యక్షుడు పూర్ణచంద్రారెడ్డి, వీరారెడ్డి, చంద్రశేఖర్, కెవిఎస్ మూర్తి, దేవదానం, నారపరాజు వెంకటేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, ధర్మోరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాల దరఖాస్తు గడువు పెంపు

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలల్లో ఇంటర్ నుంచి ఆపై చదువులు చదువుతు అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ (రెన్యూవల్, ఫ్రెష్) ఉపకార వేతనాల దరఖాస్తు గడువు పెంచడం జరిగిందని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 -25 విద్యా సంవత్సరానికి అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ విద్యార్థులు మే 31 లోపు ఆన్లైన్ telanganaepass.cgg.gov.in వెబ్సైటులో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపాల్ కాలేజీకి సంబంధించిన డిజిటల్ కీ రిజిస్టర్ చేయనివారు, తమ కాలేజీ లాగిన్ లో త్వరగా డిజిటల్ కీ రిజిస్టర్ చేసుకొని ఉపకార వేతనాల ధరఖాస్తులను పరిశీలించి జిల్లా అధికారులకి డిజిటల్ కీ ద్వారా ఆన్లైన్లో పంపించాలి అని తెలిపారు.

రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బంటు వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నిజామాబాదులో మూడవ రాష్ట్ర మహాసభలలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నల్లగొండ.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం గుత్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాలు నిర్వహించినారు ఈనాడు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక పెట్టిన పెట్టుబడి వెళ్లక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు స్వామినాథ కమిటీ సిఫారసులు ప్రకారమే పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసి చట్టం చేయాలని కోరారు. భవిష్యత్తులో రైతు సమస్యల మీద మరింత ఉద్రుక్తమైన ప్రజా పోరాటాలు నిర్వహించి రైతులకు ఎన్ని దండగా నిలబడతామని తెలిపారు.

మహనీయుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మహనీయుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు వస్కుల మట్టయ్య కోరారు.శుక్రవారం స్థానిక జ్యోతిరావు పూలే భవన్లో దళిత సంఘాల ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహించాలని పిలుపునిచారు. . ఏప్రిల్ 5న బాబు జగజీవన్ రావ్ జయంతి, 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభలను జయప్రదం చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, మచ్చ ఏడుకొండలు, తలకొప్పుల సైదులు, బొప్పని నగేష్,, నాగభూషణం, పుట్టల దినేష్, వజ్రగిరి అంజయ్య, మడుపు శ్రీను, సంద్ర నాగరాజ్, తిరుమలగిరి అంజి, బెన్నీ, ఇమ్మానియేల్, ఈశ్వర చారి, మహేష్ గౌడ్, పూసల సత్యనారాయణ, శ్రీనివాస్, కాశీ, కిరణ్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

నవ తెలంగాణ- నార్కట్ పల్లి

మండల కేంద్రంలోని ఐదు సెంటర్లలో శుక్రవారం 10వ తరగతి పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగాయి. జెడ్పీహెచ్‌స్‌లో 149 విద్యార్థులకు 149 విద్యార్థులు హాజరుకాగా ఎస్ పి ఆర్ హై స్కూల్ లో219 మంది విద్యార్థులకు 219 మంది విద్యార్థులు హాజరయ్యారు చేతన హైస్కూల్లో 105 మంది విద్యార్థులకు 104 మంది విద్యార్థు లు హాజరు కాగ(1) గైర్హాజరు అయ్యారు జెడ్పీహెచ్ఎస్ అమ్మన బోలు పాఠశాలలో 63 మంది విద్యార్థులకు 62 మంది హాజరుకాగా (1) గైర్హాజరయ్యారు అదేవిధంగా జడ్పీహెచ్ఎస్ బి. వెల్లంల లో 72 మంది విద్యార్థులకు 72 మంది విద్యార్థులు హాజరయ్యారు మొత్తం ఐదు సెంటర్లలో 608 మంది విద్యార్థులకు 606 మంది విద్యార్థులు హాజరు కాగ(2) గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి నరసింహ తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకత పై దరఖాస్తులు స్వీకరణ

నవతెలంగాణ - చండూరు

2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అమలు చేయనందున శుక్రవారం మండలం లోని బంగారిగడ్డ గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల ఉపాధ్యక్షులు నల్పరాజు యాదగిరి మాట్లాడారు. కాంగ్రెస్ హామీలెమయ్యాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు కో కన్వీనర్ కాసర్ల జనార్థన్ రెడ్డి, మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు జిల్లా నాయకులు నకరికంటి లింగస్వామి, మాధగోని నాగార్జున,నరేందర్ రెడ్డి భూతరాజు శ్రీహరి, సోమ నరసింహ, జెట్టి యాదయ్య, బంగారిగడ్డ బీజేవైఎం మండల అధ్యక్షుడు ఇడికూడా మోహన్, బోయపల్లి సాయి, గ్రామ శాఖ అధ్యక్షులు నల్పరాజు సత్తయ్య, నిమ్మల వెంకన్న, నిమ్మల బిక్షం,పెండ్యాల సాయి, జక్కిల్లసందీప్, వర్కల గణేష్, పల్లె వెంకటేశం, జక్కిల్లి మల్లయ్య లక్ష్మయ్య, ఉదయ్, నల్ప రాజు ఉదయ్, పాల్గొన్నారు.

15 నెలలు అవుతున్నా సమస్యల పరిష్కారం శూన్యం

నవతెలంగాణ-ఆలేరుటౌను

ప్రజలు ఓట్లేసి 15 నెలలు అవుతున్న పట్టణంలో సమస్యల పరిష్కారం శూన్యంగా మారిందని, పాదయాత్ర గైడర్, మాజీ సింగిల్ విండో చైర్మెన్ మొరిగాడి చంద్రశేఖర్ అన్నారు. ఆలేరు పట్టణంలో సీపీఐ(ఎం) చేపట్టిన ప్రజా జనచైతన్య పాదయాత్ర కులంపాక రోడ్డు సంతోషిమాత కాలనీలో సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్లేసి 15 నెలలు అవుతుందని, 2000 పెన్షన్లు 4000 పెంచలేదనీ, కొత్త పెన్షన్లు రాలేని విమర్శించారు.2006 నుండి కొత్త రేషన్ కార్డు పెన్షన్ అందలేదని, ఇంటికి 2500 చొప్పున మహిళలకు ఇస్తానని, కల్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తానని, సమస్యలు ప్రభుత్వం తీర్చ లేదని విమర్శించారు.శనివారం 10:30 గంటలకు ప్రజలు సమస్యల పరిష్కారం కొరకు, మున్సిపల్ ఆఫీస్ ముట్టడికి తరలిరావాలన్నారు. ప్రజలచేత ఎన్నికల ఐలయ్య ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కరించడంలో విఫలమయారన్నారు. విద్యారంగం పారిశ్రామిక సంఘం ఉపాధి అవకాశాలు పరిష్కరించాలి. పట్టణం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే, గంధ మల్ల ప్రాజెక్ట్ నిర్మాణంతోనే ఆలేరు పట్టణానికి నీరు అందుతుందన్నారు. ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి 100 పాటలు హాస్పిటల్ చేయాలన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ నగేష్ మంజూరు అయినప్పటికీ , మారిన రాజకీయ పరిస్థితుల కారణంగా నిర్మాణ పనులు జరగలేదని విమర్శించారు.

ఇండ్లస్థలాలు పంపిణీ చేయాలి

- కనగల్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-నల్లగొండ

ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమీని ఇండ్ల స్థలాలాలకు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి అన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కనగల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎమ్మార్వో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా గ్రామాలలో రేషన్ కార్డులు అందలేదని రేషన్ కార్డు లేకపోవడం వల్లసంక్షేమ పథకాలు పేదలకు అందడం లేదని అన్నారు. పెన్షన్లు రూ4 వేలకు పెంచుతామనే మాట బూటకమని అన్నారు. రైతుబంధు రైతు రుణమాఫీ ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనగల్, రామచంద్రపురం తదితర గ్రామాల్లో ఇండ్లస్థలాలు ఇండ్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సానీకట కనగల్ మండల కార్యదర్శి కానుగు లింగస్వామి, మండల కమిటీ సభ్యురాలు సుల్తానా ఎండీ అక్రమ్ ,బ్రహ్మండరెడ్డి, రామలింగమ్మ ,కట్ట నర్సింహా ,రాములు, సైదులు ,వెంకటమ్మ ,నర్సమ్మ ,పార్వతమ్మ ,కృష్ణయ్య ,లింగయ్య ,సాయులు, వెంకన్న మారయ్య ,తదితరులు పాల్గొన్నారు.



గత ప్రభుత్వం చేనేత సహకార సంఘాలను నిర్వీర్యం చేసింది



ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

గత ప్రభుత్వం పదేండ్లుగా చేనేత సహకార సంఘాలను నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శించారు. గురువారం మండలంలోని సిరిపురం గ్రామంలో సిరిపురం చేనేత సహకార సంఘం 73వ వార్షిక 78వ సాధారణ మహాసభ సంఘం అధ్యక్షులు అప్పం రామేశ్వరం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలను కొనుగోలు చేసేవారని, తద్వారా చేనేత వృత్తిదారులకు ఎంతో మేలు జరిగిందనితెలిపారు. చేనేతజౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మనందరం వెళ్లి ఆయన్ను కలిసి జియోటాగ్, ఇతర సమస్యలను వివరిద్దామని తెలిపారు. గత ప్రభుత్వం ఎనిమిదిన్నర లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారని, రాష్ట్ర ఆర్థికవ్యవస్థను ఒక గాడిలో పెట్టడానికి ముఖ్యమంత్రి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సంక్షేమపథకాల అమలులో కొద్దిగా ఆలస్యమైంది కానీ తప్పకుండా అందరికీ మేలు జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టిందని, 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. నియోజకవర్గంలో ఐదువేల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రణాళిక సిద్ధమైందన్నారు. బీసీ కులగణన ద్వారా బీసీల అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. రేవంత్‌రెడ్డి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారని, ఆయనకు మనమందరం అండగా నిలవాలని ఆశీర్వదించాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామాలకు వచ్చిన సందర్భంలో గందరగోళాన్ని సృష్టించొద్దని వారు ఏమి చెబుతున్నారో వినాలని తద్వారా మనకు మేలు జరుగుతుందని ఆసూచించారు. నూతనంగా అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరిస్తున్న అప్పం రామేశ్వరం, ఇతర కార్యవర్గం బాధ్యతగా పనిచేయాలని సిరిపురం చేనేత సహకార సంఘానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు.ఈ సందర్భంగా అప్పం రామేశ్వరం కు అభినందనలు తెలిపారు. అంతకుముందు సొసైటీ అధ్యక్షులు అప్పం రామేశ్వరం మాట్లాడుతూ సిరిపురం చేనేత సహకార సంఘం నిర్వీర్యం అయిపోయిందని ఏ ఎలాంటి ఉత్పత్తులు, కొనుగోలు, అమ్మకాలు లేవన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం దేవుడిలా సిరిపురం చేనేత సహకార సంఘాన్ని కాపాడారని తెలిపారు.. అందరి సహకారంతో సంఘానికి ఇక పూర్వ వైభోగం తీసుకొస్తామని, చేనేత వృత్తిదారుల అందరికీ చేతినిండా పని కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెయిరీ కార్పోరేషన్ చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, కేంద్ర సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు బడుగు రమేష్, పున్న వెంకటేశం, గోశిక చక్రపాణి, మిర్యాల భాస్కర్ బడుగు శంకరయ్య జెల్ల శ్రీరాములు, జెల్ల శ్రీనివాస్, రాపోలు రమేష్, పున్న రమణ విశ్వం, అప్పం గోయల్, జెల్ల వెంకటేష్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి జమీరోద్దీన్, పున్న వెంకటేశం, అప్పం పెంటయ్య, రాపోలు స్వామి, రాపోలు యాదగిరి, జెల్లలక్ష్మీనారాయణ, ఏలే నరసింహ, సంగిశెట్టి వెంకటమ్మ, చేనేత వృత్తిదారులు, పద్మశాలి నాయకులు పాల్గొన్నారు.

సత్‌ప్రవర్తనతో మెలగాలి

నవతెలంగాణ-భువనగిరి

రౌడీ షీటర్లు సత్రవర్తనతో మెలగకుండా ఉంటే చర్యలు తప్పవని ఏఎస్పీ కంకణాల రాహుల్‌రెడ్డి హెచ్చరించారు. భువనగిరి ఏసీపీ పరిధిలో ఉన్న యాక్టివ్ రౌడీ షీటర్స్ శుక్రవారం తన కార్యాలయం వద్ద కౌన్సెలింగ్ నిర్వహించారు.రౌడీ షీటర్లు అల్లర్లు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. చెడు నడత కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు.రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. భద్రతా పరంగా రాబోయే రంజాన్ పర్వదినానికిగాని, లోకల్ బాడీ ఎలక్షన్‌లో భువనగిరి డివిజన్‌లో అక్రమ కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భువనగిరి డివిజన్‌లో 78 మంది యాక్టీవ్ రౌడీ షీటర్స్‌కి 53 మంది రౌడీ షీటర్లు హాజరయ్యారు. రౌడీ షీటర్ల గత రికార్డులను సమీక్షించి, వారి ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు పోలీసు అధికారులకు ఆదేశాలిచ్చారు.ఈ సమావేశంలో సీఐలు చంద్రబాబు, సురేష్‌కుమార్, సంతోష్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీశైలం, భువనగిరి పట్టణ ఎస్ఐలు కుమారస్వామి, లక్ష్మీనారాయణ ఉన్నారు.

పీఏసీఎస్‌ను పూర్తిగా అభివృద్ధి చేస్తా



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పీఏసీఎస్ సంఘాన్ని శాయశక్తులకు కృషిచేసి అభివృద్ధి చేస్తానని పీఏసీఎస్ చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సహకార సంఘం కార్యదర్శి రమేష్ జమ ఖర్చులు అంచనా బడ్జెట్‌ను చదివి వినిపించారు. పాలకవర్గ సభ్యులు సర్వసభ్య సమావేశాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి తెలిపారు. రూ.1 కోటి నిధులతో 750 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణం కార్యాలయ ప్రహరీ గోడ స్వాములవారి లింగోటం గ్రామంలో భవనాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. అనంతరం రైతుల సమావేశ మందిరం పనులకు చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి పాలకవర్గ సభ్యులతో కలిసి భూమి పూజ చేశారు.పిలాయిపల్లి కాలువను వెడల్పు పెంచి మండలంలోని గ్రామాల రైతులకు సాగునీరు అందియాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, పాలకవర్గ సభ్యులు చిన్నగోని అంజయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి,మాజీ చైర్మెన్ చిర్క సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ బూరుగు కృష్ణారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్‌గౌడ్ ,జెజెరెడ్డి, కొత్త పర్వతాలు యాదవ్, సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వానికి లంబాడీలు రుణపడి ఉంటారు'

నవతెలంగాణ-సూర్యాపేట



ఎన్నో ఏండ్లుగా తమ భాషను అధికారికంగా గుర్తించాలని పోరాడుతున్న లంబాడీల ఆకాంక్షను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేయడంతో లంబాడీలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని మాజీ ఎంపీపీ ధరావతు వీరన్న నాయక్, మాజీ జడ్పిటిసి జాటోతు రాజేష్ నాయక్, బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం జిల్లా అధ్యకులు పి. ధారాసింగ్ లు అన్నారు. లంబాడీల గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం స్థానిక కొత్త బస్టాండ్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన అనంతరం వారు మాట్లాడారు. లంబాడీలు తమ భాష అయిన గోర్ బోలి భాషను అధికారికంగా ప్రకటించాలని ఎన్నో పోరాటాలు చేసిన గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకుంటుందని నమ్మకం తమకు మొదటి నుంచి ఉందని అందులో భాగంగానే గోర్ భోలి భాషను రాజ్యాంగం లోని 8వ షెడ్యూల్లో చేర్చాలని అసెంబ్లీ లో తీర్మానం చేయడాన్ని యావత్ గిరిజన జాతి హర్షిస్తుందన్నారు. గోర్ బొలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చేలా అసెంబ్లీలో తీర్మానం చేసేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు నాగు నాయక్, చత్రు నాయక్, వాసు నాయక్, డీ.మంగత్యా నాయక్, అజయ్ నాయక్, జి.హుస్సేన్ నాయక్, వి.వెంకన్న నాయక్, తావుర్య నాయక్, అమ్రు నాయక్, పాండు నాయక్, మహేందర్ నాయక్, బి. సైదా నాయక్, వీరు నాయక్, లాలు నాయక్, బాలాజీ నాయక్, మహేశ్ నాయక్, రామ్ సింగ్, కిషన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సన్నబియ్యం అందించడమే లక్ష్యం



నవతెలంగాణ-నేరేడుచర్ల

రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా శుక్రవారం సాయంత్రం నేరేడుచర్లలోని ఏవన్ ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండలాల ముస్లిములకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల గరిడేపల్లి పాలకిడు తహసిల్దార్లు సురగిసైదులు, బండ కవిత, కమలాకర్, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి,ట్రాన్స్ కో ఏఈ పందిరి శ్రీనివాస్, నేరేడుచర్ల పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, నారపరాజు సుబ్బారావు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ ఎంపీపీ భూక్యగోపాల్, మాజీ కౌన్సిలర్లు షేక్ బాషా, రణపంగా నాగయ్య, బైరెడ్డి జితేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నక్క రమాదేవి, మాజీ సర్పంచ్ లు మాలోత్ మోతిలాల్ నాయక్, ఆకారపు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంకొండ నరసింహారావు, చింతమల్ల సైదులు, పాల్వాయి కృష్ణమూర్తి, గంటసైదులు, రామకృష్ణ, కుంకు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అన్నెపర్తి గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ ప్రారంభం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మాగాంధీ యూనివర్సిటీలోని సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ నాలుగవ యూనిట్ ఆధ్వర్యంలో అనపర్తి గ్రామంలో వేసవి శిబిరాన్ని ప్రారంభించారు. వారం రోజుల శిబిరంలో గ్రామములో అనేక సేవ అవగాహన కార్యక్రమాలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేపట్టనున్నారు. మొదటి రోజున విద్యార్థులు ట్రాన్సాక్ట్ వాక్ ద్వారా గ్రామాన్ని పరిశీలించి ప్రముఖులతో, యువకులతో పరిచయం అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి మాట్లాడుతూ గ్రామీణ శిబిరాల ద్వారా స్థానిక స్థితిగతులను అవగాహన చేసుకుని అభ్యాసనకు అన్వయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా కె ప్రేమ్ సాగర్, ప్రోగ్రాం అధికారి బి వీరస్వామి, వాలంటీర్లు పాల్గొన్నారు.

మార్చి 31లోగా ఆస్తిపన్ను చెల్లించాలి



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పురపాలక ప్రజలు ఈనెల 31వ తేదీ వరకు ఆస్తి పన్ను చెల్లిస్తే, వడ్డీలో 90 శాతం రాయితీని పొందవచ్చని తిరుమలగిరి మున్సిపల్ కమీషనర్ ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు రాష్ట్రంలోని అన్ని పట్టణ, మున్సిపాలిటీ, స్థానిక సంస్థలలో వన్ టైం సెటిల్ మెంట్ (ఓటిఎస్) క్రింద ఆస్తి పన్ను వడ్డీ బకాయిలలో 90 శాతం రాయితీని కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ అవకాశాన్ని మున్సిపల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ కోరారు. 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు వడ్డీతో ఇప్పటికే చెల్లించిన సదరు ఇంటి యజమానులకు, చెల్లించిన వడ్డీలో 90 శాతం వడ్డీని వచ్చే 2025-26 ఆర్థిక సంవత్సరం వరకు ఆస్తి పన్నులో సర్దుబాటు అవుతుందని కమీషనర్ మున్సిపల్ ప్రజలకు సూచించారు.

నిరుపేదలకు ఇండ్లు,స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వాలి





- ప్రజా సమస్యల పరిష్కారం కోసమే సీపీఐ(ఎం) పాదయాత్ర
- సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు
- మండుటెండలను సైతం సాగిన ప్రజా జనచైతన్య పాదయాత్ర

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రెండు రోజులుగా ఆలేరు మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ప్రజా జనచైతన్య పాదయాత్ర మండే ఎండలను సైతం లెక్కచేయకుండా కొనసాగింది. ఆలేరు పట్టణంలోని నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు, వివిధ రకాల పెన్షన్లు ఇవ్వాలని , ఎన్నికల హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని, ప్రజల అవసరాలను భేషరత్తుగా ప్రభుత్వం తీర్చాలని డిమాండ్ చేస్తూ, పట్టణంలోని బూడిది గడ్డ, రామసముద్రం రోడ్ , ద్వారకా నగర్‌లో కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. పట్టణంలో ఉన్న వందలాది మంది పేదలకు ఇండ్లు, ఇండ్లస్థలాలు, రేషన్ కార్డులు ,ప్రభుత్వాలు ఇవ్వకపోవడం వలన అర్హులైన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ,వెంటనే అరుహైన పేదలకు సంక్షేమ పథకాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పట్టణంలో స్థిర నివాసం ఉంటున్న, స్థలం లేని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాల , స్థలం ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండే ఎండలను సైతం లెక్కచేయకుండా ప్రజల సమస్యలు పరిష్కరించాలని పాదయాత్ర నిర్వహిస్తున్న పాదయాత్ర బృంద సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు.సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ ఆలేరు పట్టణం పేరుకు నియోజకవర్గ కేంద్రమైనప్పటికీ నియోజకవర్గ స్థాయిలో ఇది అభివృద్ధి చెందలేదని దీనికి పాలకవర్గాల నిర్లక్ష్యమే కారణమని విచారం వ్యక్తం చేశారు. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా, ఆలేరు రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని, ఆలేరు ప్రభుత్వాస్పత్రి 100పడుకులుగా, అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.జాతీయ రహదారి దగ్గరగా ఉండటం వలన రోడ్డు ప్రమాదాల బారినపడి పాదాచారులను, వాహనదారులను రక్షించే విధంగా ఆలేరు ప్రభుత్వాస్పత్రి సేవలందించ లేకపోతుందన్నారు. ఆస్పత్రిలో ఐసీయూ సేవలను ప్రారంభించి 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తేనే, ఇక్కడ ప్రజల వైద్య సేవలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. గర్భవతులకు, బాలింతలకు శిశువులకు వైద్య సేవలు అందించే విధంగా చూడాలన్నారు. ఎక్స్‌రే పనిచేయడం లేదని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలన్నారు. ఆలేరు ప్రాంతానికి సాగు, తాగు నీరందించే గంధమల్ల రిజర్వాయర్‌ను నిర్మించాలని ,ఆలేరు వాగులో నీరు నెలలకొద్ది ప్రవహించి పైప్రాంతానికి వెళ్తున్నప్పటికీ,ఆలేరు ప్రాంతంలో వ్యవసాయ భూములలో కానీ మంచినీటి బోర్లలో కానీ నీటిమట్టం పెరగలేదని పట్టణంలో అనేకమంది రైతులు మొరపెట్టుకుంటున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన ఆలేరు వాగులో చెక్‌డ్యాములు నిర్మాణం చేపట్టి, ఈ ప్రాంత సాగు, తాగు నీటి అవసరాలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, పట్టణ కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్,మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ ,పాదయాత్ర బృందం సభ్యులు ఇక్బాల్, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మొరిగాడి రమేష్,వడ్డేమాన్ బాలరాజ్ ,బొప్పిడి యాదగిరి, కాసుల నరేష్ ,మొరుగాడి మహేష్,మొరుగాడి అజయ్, చెక్క పరశురాములు, వడ్డేమాన్ విప్లవకుమార్, యాసారపు ప్రసాద్,మొరిగాడి స్వరూప ,అయిలీ చంద్రకళ,మొరగాడి మంజుల, ఐదు అంజమ్మ, మొరిగాడి అనిత, ప్రజా జనచైతన్య యాత్ర రూట్ మేనేజర్‌గా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మెన్ మొరిగాడి చంద్రశేఖర్ వ్యవహరించారు. ఈ పాదయాత్రకు సంఘీభావంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, ఘనగాని మల్లేశం, ఎస్ఎఫ్ఐ మాజీ మండల కార్యదర్శి చెన్న రాజేష్, మల్లేశం,కటకం సుదర్శన్ ,బర్ల సిద్దులు, నాగరాజు,మాధవి,నవీన్, సుధగాని సత్యరాజయ్య,పిక్క గణేష్,బండ శ్రీనివాస్, మిట్ట శంకరయ్య,ఘనగాని రాజు ,రాచర్ల సిద్దులు, సూదగాని నరేందర్, ఘనగాని భాగ్యమ్మ మొరిగాడి శ్రీలత,మోడిగారి మహాలక్ష్మి, సువర్ణ, ఎలగందుల లక్ష్మి,అంగిరేకుల భాగ్య ,మైలారం కళ్యాణి ,కందుల విజయ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు పాదయాత్ర బృందం సభ్యులు తెలియజేశారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ పెన్షన్లు లేని పేదలు పెద్ద సంఖ్యలో ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

సీపీఐ(ఎం) ప్రజా జనచైతన్య పాదయాత్ర కొనసాగిందిలా ..

పట్టణంలో శుక్రవారం సీపీఐ(ఎం) ప్రజా జనచైతన్య పాదయాత్ర ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. పట్టణంలోని కాటమయ్య నగర్‌లో వేదిక ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ప్రసంగించిన అనంతరం పాదయాత్ర, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, కమిటీ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మెన్ మొరిగాడి చంద్రశేఖర్ పాదయాత్ర గైడర్, జిల్లా కమిటీ సభ్యులు పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, పట్టణ కమిటీ సభ్యులు మొరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, మొరిగాడి అజయ్, మొరిగాడి మహేష్, బొప్పిడి యాదగిరి, వడ్డేమాన్ విప్లవకుమార్, కాసుల నరేష్, చెక్క పరశురాములు, యాసారం ప్రసాద్,మురిగాడి స్వరూప, మొరిగాడి మంజుల, ఐలి చంద్రకళ, ఐలీ అంజమ్మ, మొరిగాడి అనిత, సభ్యులకు పూలమాలలు వేసి పాదయాత్ర ప్రారంభించారు. కాటమయ్య నగర్ నుండి ప్రారంభమైన ప్రజా జనచైతన్య యాత్ర పీఏసీఎస్ కార్యాలయం, శివాలయం, రైల్వేస్టేషన్, చౌరస్తా వారికి వెళ్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు పాదయాత్ర సభ్యులు పూలమాలలు వేశారు. ఆదర్శనగర్, బృందావన్ కాలని, క్రాంతినగర్, రైల్వే గేట్ మీదిగా దినేష్ గార్డెన్ వరకు సాగింది. మధ్యాహ్న భోజనం అనంతరం భారత్ నగర్, పోచమ్మ వీధి, రామ్ శివాజీనగర్, కుర్మా సంఘం, అంబేద్కర్ నగర్, అర్జనవాడ, హనుమాన్ టెంపుల్, రంగనాల రంగనాయక ఆలయం, బొడ్రాయి, బ్రహ్మంగారి గుడిమీదుగా కులంపాకరోడ్డు సంతోష్‌నగర్ కాలనీలు చుట్టూ మీడుతూ ప్రజా జనచైతన్య యాత్ర కొనసాగింది. పట్టణంలో పేరుకుపోయిన మౌలిక సదుపాయాలు, వ్యక్తిగత సమస్యలు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు , రేషన్ కార్డులు, పెన్షన్లు ఇతర ప్రజా సమస్యలు పరిష్కరించాలని ముఖ్య ఉద్దేశంతో ప్రజా జనచైతన్య యాత్ర కొనసాగింది. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాదయాత్ర కొనసాగింది. ప్రజలు వాడవాడన బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఆలేరు మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూకంటి పౌల్, బండ శ్రీనివాసు, మొరిగాడి అశోక్ ,మొరిగాడి ఆంజనేయులు, మొరిగాడి రాజు, బర్ల సిద్దులు, గనగానిరాజు, కటకం సుదర్శన్, రామ్‌చర్ల సిద్దులు, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

వీధికుక్కల నియంత్రణకు సత్వర చర్యలు చేపట్టాలి

- ఏప్రిల్ ఒకటి నుండి జీఎంపీఎస్ ఆధ్వర్యంలో నిరసనలు
- జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్రంలో గొర్రెల,మేకల పెంపకం దారుల సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని, వీధికుక్కల నియంత్రణకు సత్వర చర్యలు చేపట్టాలని కోరుతూ జీఎంపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 1నుండి మున్సిపాలిటీ,గ్రామ పంచాయతీ కార్యాలయాల ముందు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు పిలుపునిచ్చారు.శుక్రవారం భువనగిరిలోని వృత్తిదారుల కార్యాలయంలో దయ్యాల నర్సింహ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వీధికుక్కల నియంత్రణకు మున్సిపల్,పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.గడిచిన మూడు నెలల్లో జిల్లావ్యాప్తంగా 5 మండలాలు 8 గ్రామాల్లో సుమారు 150 గొర్రెలు,60 పిల్లలను వీధికుక్కలు చంపివేయగా వృత్తిదారులు రూ.18లక్షలు ఆర్థికంగా నష్టపోయారని గుర్తు చేశారు.వీరికి ప్రభుత్వాల నుండి ఎటువంటి నష్టపరిహారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్,రాష్ట్రంలో నగదుబదిలీ ద్వారా గొర్రెల పంపిణీ పథకాలకు ప్రభుత్వాలు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని,ఉచిత గొర్రెల బీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.గొర్రెల దొంగతనాలు అరికట్టేందుకు రాత్రిపూట పోలీసు గస్తీ, సిసి కెమెరాల సంఖ్యను పెంచాలని కోరారు. వృత్తిరీత్యా చనిపోయిన గొర్రెల కాపరులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని,కొత్త జిల్లాల ప్రాతిపదికన యూనియన్ ఏర్పాటు చేసి ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా యూనియన్ డైరెక్టర్ బండారు నర్సింహ, అధ్యక్షుడు దయ్యాల నర్సింహ, ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం,సహాయ కార్యదర్శి ఎల్లాంల సత్యనారాయణ,కొండె శ్రీశైలం, తెల్జూరి మల్లేష్, క్యాసాని నవీన్, దేవునూరి బాలయ్య, చలమందరాజు, నారి వెంకటేశం పాల్గొన్నారు.

గెజిటెడ్ లెక్చరర్ గా డా. నర్రా ప్రవీణ్ రెడ్డి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్ పల్లికి చెందిన కవి, రచయిత, తెలుగు సాహిత్య పరిశోధకులు డా. నర్రా ప్రవీణ్ రెడ్డి ప్రభుత్వ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించాడు. పదవ తరగతి వరకూ నార్కట్ పల్లిలోనే చదివిన ప్రవీణ్ స్వగ్రామం వట్టిమర్తి. కాగా ప్రతిష్ఠాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీజీ పూర్తి చేసి గోల్డ్ మెడల్ పొందాడు. అదే యూనివర్సిటీలో చిన్న వయస్సులోనే జె ఆర్ ఎఫ్ సాధించి డా. ఎస్. రఘు గారి పర్యవేక్షణలో పీ హెచ్ డీ పూర్తి చేసి డాక్టరేట్ డిగ్రీని తీసుకున్నాడు. 2022లో టీజీపీఎస్సి గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇటీవల వచ్చిన ఫలితాలలో దానికి ఎంపికకాబడి ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించాడు డా. నర్రా ప్రవీణ్‌రెడ్డి. విద్యార్థులను చదువులో రాణింపజేస్తూనే మేధావులుగా, కళాకారులుగా, నాయకులుగా తయారు చేయడమే తన బోధనా లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపాడు .ప్రవీణ్‌కు ఉద్యోగం రావడం పట్ల ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆచార్యులతో పాటు పద్మశ్రీ డా. కూరెళ్ళ విఠలాచార్య, తెలంగాణ సాహిత్య అకాడెమీ తొలి అధ్యక్షులు డా.నందిని సిధారెడ్డి, ఎం.వి. గోనారెడ్డి, ఆచార్య బన్న అయిలయ్య, నీలం సంపత్, డిప్యూటీ కలెక్టర్ డా.ఏనుగు నరసింహారెడ్డి, డా. పోరెడ్డి రంగయ్య, అభినయ శ్రీనివాస్, కూరెళ్ళ శ్రీనివాస్, పామర్తి శంకర్, నుస్రత్ అలీ, బోడ శంకర్, తౌర్ర ఉప్పలయ్య, అనుముల శ్రీనివాస్, రాధారపు భిక్షపతి తదితరులు అభినందనలు తెలిపారు.

తెలంగాణ సాహితీ అభినందన

యువ నవలారచయిత డా. నర్రా ప్రవీణ్ రెడ్డి గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించడం పట్ల తెలంగాణ సాహితీ రాష్ట్ర కమిటీ శుభాకాంక్షలు తెలిపింది. తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వల్లభాపురం జనార్దన, కె.ఆనందాచారి, రాష్ట్ర నాయకులు అనంతోజు మోహన్ కృష్ణ, ఎస్.కె.సలీమ, జిల్లా నాయకులు ఏభూషి నరసింహ, కుకుడాల గోవర్ధన్, బూరుగు గోపీకృష్ణ అభినందనలు తెలిపారు.

రాయితీ వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి మురళి

నవతెలంగాణ-నూతనకల్

ప్రభుత్వం రాయితీపై ఇచ్చే వ్యవసాయ యాంత్రిక పరికరాలను మహిళా రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మురళి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. మండల మహిళా రైతులకు ట్రాక్టర్ పనిముట్లు రోటివేటర్ 03, విత్తనాలు విత్తె పరికరం ట్రాక్టర్ ద్వారా 01, పవర్ ఆపరేటర్ స్ప్రే పంపులు 05, బ్యాటరీ ఆపరేటర్ మందులు పిచికారి చేసే పంపులు 05, యూనిట్లు మండలానికి కేటాయించబడ్డాయని ఇవి మహిళా రైతులకు 50 శాతం రాయితీతో ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. అవసరం ఉన్నవారు సంబంధిత ఏఈ ఓలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అనాజిపురం గ్రామానికి నిధులు కేటాయించాలని వినతి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామానికి నిధులు కేటాయించాలని కోరుతూ శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కోరారు. గ్రామానికి సీసీరోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ మైలారం వెంకటేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు వెలిశాల మురళి మాజీ వార్డ్ మెంబర్ గోగు శ్రీనివాస్, కాంగ్రెస్ మండల కార్యదర్శి బోల్లపల్లి అశోక్, తిల్జీరి వెంకటేష్ ,బొల్లేపల్లి జానకిరామ్‌లు పాల్గొన్నారు.

పట్టణంలో సమస్యలు లేకుండా చూడాలి



- మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో ఉగాది పండుగను పురస్కరించుకొని పారిశుధ్యం, మంచినీటి సరఫరా, లైటింగ్ సమస్యలు లేకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె. సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించినసమావేశంలో ఆయన మాట్లాడుతూ మోత్కూర్‌లో ఉగాది పండుగను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, పారిశుధ్యం నీటి సరఫరా లైటింగ్ సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే త్వరితగతిన పూర్తి చేయాలని, జూనియర్ అసిస్టెంట్లకు, వార్డు ఆఫీసర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు,జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గుర్జ రామచంద్రం

నవతెలంగాణ-మునుగోడు



ఈ నెల 25, 26 ,27 తేదీల్లో నిజామాబాద్‌లో జరిగిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలో నల్లగొండ జిల్లా మునుగోడు మండలం కచలాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుర్జ రామచంద్రం ను తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాల పై రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు . కాకులను కొట్టి గద్దలకు వేసే విధంగా కేంద్ర ప్రభుత్వం పరిపాలన చేస్తూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నదని మండిపడ్డారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడేందుకు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన రామచంద్రను మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు , వివిధ ప్రజాసంఘాల నాయకులు అభినందనలు తెలియజేశారు.

ఎమ్మెల్యే మందుల సామేల్‌కి మంత్రి పదవి ఇవ్వాలి

- కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు



నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు దళితుడు నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన ఎమ్మెల్యే మందుల సామేల్‌కి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు కాంగ్రెస్ అధిష్టానాన్ని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర జనాభాలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు దాదాపు 33 లక్షల పైగా ఉన్నారని జనాభా ప్రాతిపదికపై సామెల్‌కి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. నియోజకవర్గంలో గడిచిన 13 నెలల కాలంలోనే రూ.1400 కోట్లతో నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి చేసిన ఘనత ఆయనదే అని అన్నారు నియోజకవర్గ అభివృద్ధి కోసం అనునిత్యం అసెంబ్లీలో సమస్యలను లేవనెత్తుతూ నియోజక విద్యవైద్యా వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందాలని లక్ష్యసాధనతో ఆయన కృషి చేస్తున్నారని అన్నారు. అను నిత్యం నియోజకవర్గాన్ని పర్యటిస్తూ పలు ప్రభుత్వ కార్యాలయాన్ని తనిఖీ చేసి ఆ సమస్యలను అసెంబ్లీలో చర్చించి పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. అతనికి మంత్రి పదవి ఇచ్చి రాష్ట్రంతో పాటు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.

చెరుకు శ్రీరాములు మృతి పట్ల సీపీఐ(ఎం) సంతాపం



నవతెలంగాణ-నకిరేకల్

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు శ్రీరాములు అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం సీపీఐ(ఎం) నాయకులుమృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి జోహార్లు అర్పించారు. జోహార్లు అర్పించిన వారిలో ఆ పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్‌గౌడ్, వంటే పాక వెంకటేశ్వర్లు, నాయకులు బొజ్జ చిన్న వెంకులు, సాకుంట్ల నరసింహ, వంటే పాక కృష్ణ, ఏర్పుల రాజేశ్వర్, వంటే పాక జమదగ్ని పాల్గొన్నారు.

పలువురు సంతాపం

చెరుకు శ్రీరాములు మృతి పట్ల కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటిప్రసన్న రాజ్, న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు యం. డేవిడ్‌కుమార్, బి.సి.పీ రాష్ట్ర నాయకులు గాజుల శ్రీనివాస్, జనశక్తి నాయకులు పలస యాదగిరి, శ్రీరాములు కుమారుడు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చెరుకుసతీష్, న్యూడెమోక్రసీ నాయకులు అంబటి చిరంజీవి, బురుగు సత్తయ్య, ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప, న్యూడెమోక్రసీ జిల్లా సీనియర్ నాయకుడు రాయి కృష్ణ, కప్పుల వసంత, వేముల శంకర్, గూడూరు సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ గాజుల సుకన్య, హెచ్.ఆర్.ఎఫ్ నాయకులు అక్కినపల్లి వీరస్వామి సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అంతి మయాత్ర కార్యక్రమం కళాకారుల ఆటపాటలతో జరిగింది.

6 గ్యారంటీలు 420 లాగా మిగిలిపోయాయి

చౌటుప్పల్ రూరల్ : 2023 సాధారణ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ తెలంగాణ ఎన్నికలలో హామీల్లో భాగంగా 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి అమలు చేయకపోవడంలో విఫలమయ్యారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో లింగోజిగూడెం 3వ వార్డులో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్న ఇంతవరకు ఏ హామీలు నెరవేర్చక పోవడంతోటి ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య భాజపా మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నాయకులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్,శాగ చంద్రశేఖర్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్,కడారి ఐలయ్య యాదవ్,కట్ట కృష్ణ,బండారు మహేందర్ రెడ్డి, ఊదరి రంగయ్య,26వ బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్,27వ బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి,బాతరాజు లింగస్వామి పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ దూషించాడని మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-మిర్యాలగూడ



సీనియర్ సిటిజన్ యాక్టు క్రింద తన కార్యాలయానికి పిలిపించుకొని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ నోటితో చెప్పలేని విధంగా దూషించాడని ఓ మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. మాడుగుల పల్లి మండలం చింతలగూడెం గ్రామానికి చెందిన పొంతటి కొండల్ రెడ్డి రాములమ్మ వృద్ధ దంపతులు తమను తమ కొడుకులు కోడండ్లు పట్టించుకోవడంలేదని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఫిర్యాదు చేశారు. దీంతో వారికి నోటీసులు ఇచ్చి ఆఫీసును పిలిపించారు. కొండల్ రెడ్డి రాములమ్మ కొడుకు కోడలు దామోదర్ రెడ్డి పున్నమ్మలు సబ్ కలెక్టర్ ముందు శుక్రవారం హాజరయ్యారు. ఈ క్రమంలో తమ అత్తమామలు చెప్పిన విషయాన్ని విని తమను వివరణ అడగకుండా విపరీతంగా దూషించాడని అదేవిధంగా మహిళా పోలీసులతో కార్యాలయం బయటకు నెట్టి వేసారని పేర్కొంది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన పున్నమ్మ మిర్యాలగూడలోనే గడ్డి మందు కొనుగోలు చేసి చింతలగూడెం గ్రామానికి వెళ్లి గడ్డి మందు త్రాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది వెంటనే గమనించిన భర్త దామోదర్ రెడ్డి మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. ఒక ఉన్నత స్థాయిలో ఉన్న అధికారి తనను ఇష్టం వచ్చినట్లుగా తిట్టాడని దీనివల్లనే తాను గడ్డిమందు త్రాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పున్నమ్మ పేర్కొంది. కాగా ఈ విషయంపై సబ్ కలెక్టర్ వివరణ కోసం ఫోనులో ప్రయత్నించగా స్పందించలేదు.

ఎండిపోయిన వరి రైతులకు ఎకరానికి రూ.30 వేలివ్వాలి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ఎండిపోయిన వరి రైతులకు ఎకరానికి రూ.30 వేల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి రత్నం శ్రీకాంత్ డిమాండ్ చేశారు.శుక్రవారం పంతంగి పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఎండిన వరి పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా రత్నం శ్రీకాంత్ మాట్లాడుతూ పంతంగి గ్రామంలో అనేక మంది రైతుల పంట పొలాలు ఎండిపోయి నష్టపోయారని తెలిపారు.నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని ఎకరానికి రూ.30వేలివ్వాలని డిమాండ్ చేశారు.గ్రామంలో నెలకొన్న సమస్యలపై రేపు పంతంగి గ్రామం నుండి చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం వరకు పాదయాత్ర చేసి ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి, మండల కమిటీ సభ్యులు బోయ యాదయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు చిరిక అలివేలు, సబ్ శాఖ 1 కార్యదర్శి నేరడి మహేష్, మహిళా శాఖ కార్యదర్శి రొడ్డ సోని, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ శాఖ కార్యదర్శి మీసాల లింగయ్య, పార్టీ గ్రామ కమిటీ సభ్యులు సిద్ధగోని శ్రీకాంత్, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు రొడ్డ శ్రీకాంత్, సుక్క శ్రీకాంత్, గ్రామ శాఖ సభ్యులు బర్రె రాజు పెరియర్, బోయ నాగేష్ రైతులు కడగంచి చిన్న మల్లేష్,కడగంచి గలిమ్ పాల్గొన్నారు.

సహకార సంఘం బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలి



నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంక్‌లో రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి సహకార సంఘం బ్యాంకు అభివృద్ధికి రైతులు తోడ్పడాలని పీఏసీఎస్ చైర్మెన్ జిల్లాల శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు రుణాలు సకాలంలో చెల్లించి మరల రుణాలను పొందవచ్చునని అన్నారు. రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోఆపరేటివ్ బ్యాంక్, ఐకెపి కేంద్రాలలో మద్దతు ధరకు ధాన్యాన్ని రైతులు విక్రయించాలన్నారు. ఈ కార్యర్యక్రమంలో డీసీఓ శ్రీధర్,ఆడిటర్ రామనర్సయ్య వైస్‌చైర్మెన్ జహంగీర్, సీఈఓ యాస కిరణ్‌కుమార్‌రెడ్డి,డైరెక్టర్లు నోముల వెంకటరెడ్డి, తండ నరసింహ, పంజాల వెంకటేష్ పాల్గొన్నారు.

ఎడ్ల పందాలకు మొదటి బహుమతి ప్రకటించిన బుసిరెడ్డి పౌండేషన్ చైర్మెన్

నవతెలంగాణ-పెద్దవూర

గుర్రంపూడ్ మండలం కొప్పోలు గ్రామంలో నిర్వహించే ఎడ్ల పందేలాకు మొదటి బహుమతి రూ.25,000ల బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్‌బుసిరెడ్డి పాండు శుక్రవారం ప్రకటించారు.,నాగార్జునసాగర్ నియోజకవర్గం, గుర్రంపోడు మండలం, కొప్పోలు శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం (జాతర) సందర్భంగా వద్దిరెడ్డి గూడెం స్టేజీ దగ్గర మాజీ సర్పంచ్ తిరుగుడు లింగారెడ్డి, తేలుకుంట్ల రవి, రామకృష్ణ, పలువురు కొప్పోలు గ్రామ ప్రజలు మొదటి బహుమతి ప్రకటించమని అడగ్గానే చేద్దామని ఎడ్ల పందేలాకు మొదటి బహుమతి ప్రకటించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు బుసిరెడ్డి పాండురంగారెడ్డి చేస్తున్న కృషికి గాను హర్షం వ్యక్తం చేస్తూ పాండు రంగారెడ్డి ని సన్మానించారు.

కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో పూజలు



నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

మండలంలోని పోతిరెడ్డి పల్లిగ్రామంలోని శ్రీకంఠ మహేశ్వరస్వామి దేవాలయాన్ని మాజీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్‌గౌడ్, మాజీ సర్పంచులు గనగాని మాధవి మల్లేశం గౌడ్, నాగుల యొయాతిరాజు, మండల నాయకులు కోరె భిక్షపతి, ప్రతికంఠం శంతన్‌రాజు, గడ్డంసతీష్, మాద మచ్చగిరి, పరకాల అంజయ్య, బత్తిని నరేష్ పాల్గొన్నారు.

ఇప్ప వెంకటయ్య సేవలు ఆదర్శం, అభినందనీయం

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం బొందుగుల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఇప్ప.వెంకటయ్య సేవలు అభినందనీయం, ఆదర్శమని పలువురు కొనియాడారు. ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సత్కార కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు బంధువులు, పాల్గొని మాట్లాడారు. ఇప్ప వెంకటయ్య పద్మ దంపతుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి కందుల సత్యనారాయణ మాట్లాడుతూ నిరంబరుడు శ్రేయోభిలాషి బొందుగుల గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆదర్శంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు ఇప్ప వెంకటయ్య అన్నారు. తన 25 సంవత్సరాల పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని నుండి పదవి విరమణ పొందడం బాధాకరమన్నారు.విశ్రాంత ఉపాధ్యాయునిగా ఉండి పలు సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొనాలని డీఈవో సత్యనారాయణ చెప్పారు.అనంతరం వెంకటేశ్వర్లు పద్మ దంపతులను గజమాలతో శాలువలతో మెమెంటులతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి గడసందుల మధుసూదన్, పీఆర్టీయూఎస్ జిల్లా కుంట్ల అమరేందర్‌రెడ్డి, రాజపేట ఎంఈఓ చందరమేష్, ఎంపీడీవో కె.నాగవేణి, డిప్యూటీ తహసీల్దార్ ఎస్.వెంకట్‌రెడ్డి, బొందుగుల సంధ్యారాణి, ఉపాధ్యాయులు కే.రాజేశ్వరి ఆర్. అఖిల, విద్యా వాలంటరీ సువర్ణ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానం చేశారు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జంగిటి కృష్ణ, రఘునాథపురం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొంపెల్లి మనోజ్ కుమార్ బంధువుల ప్రధానోపాధ్యాయులు జే.ప్రభాకర్, పారుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శివకుమార్, రాజపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంతి, రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, వంచ ఉపేందర్‌రెడ్డి, జంగిటి కృష్ణ, బొమ్మకంటి బాలరాజ్, పెంటపర్తి మాదవరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్‌రెడ్డి, బీజేపీ మండల కన్వీనర్ షాపురం శ్రీశైలంగౌడ్, పాల్గొన్నారు.

రైతు సత్యాగ్రహంలో పాల్గొన్న గుర్రం ప్రవీణ్‌రెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు నల్గొండ కలెక్టరేట్ కార్యాలయం నందు నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి బీజేవైఎం మండల అధ్యక్షులు గుర్రం ప్రవీణ్ రెడ్డి హాజరయ్యారు. మాట్లాడుతూ కరెంట్ కొరత కారణంగా కాలువలలో నీరు ఇవ్వని కారణంగా ఎండిపోయిన వరి పొలాలకు ప్రతి ఎకరానికి రూ.30 వేలివ్వాలని డిమాండ్ చేశారు. అన్నిరకాల వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ ధరలకు అందించాలని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. వరి కోతలు మొదలైనందున సత్వరమే ఐకేపీ సెంటర్లు ప్రారంభించి సకాలంలో కొనుగోలు ప్రారంభించాలని, బస్తాల కొరత లారీల కొరత లేకుండా చూడాలని, దొడ్డు వడ్లకు కూడా రూ.500 బోన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు,జిల్లా అధ్యక్షు అశోక్‌గౌడ్, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రదాన కార్యదర్శి జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షులు పక్కిరు రాజేందర్‌రెడ్డి ,నాయకులు, మండల నాయకులు బోగురంపేట సుధాకర్‌రెడ్డి, ఉడుత శేఖర్ ముదిరాజ్, సతీష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



అమ్మతల్లి నివారణా టీకాల పంపిణీ

భువనగిరికలెక్టరేట్ : అమ్మ తల్లి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మండలంలోని చీమల కొండూరు గ్రామంలో అమ్మ తల్లి టీకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ పశు వైద్యాధికారి భూషబోయిన నరసింహ యాదవ్, గొర్రెల కాపర్ల సంఘం నాయకులు మదార్, బాలరాజు, సాయిలు, ఆంజనేయులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

భువనగిరి : భువనగిరి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ నామినేషన్లు పత్రాల స్వీకరణ గురువారం ముగిసింది.అధ్యక్షుని కోసం రెండు నామినేషన్లు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి స్థానాల కోసం ఇద్దరు చొప్పున నామినేషన్లు వేశారు. ఉపాధ్యక్ష, సహాయ కార్యదర్శి, లైబ్రరీ, సాంస్కృతిక కార్యదర్శికి ఒక్కో అభ్యర్థి నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి భాస్కర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నామినేషన్లు పరిశీలన, శనివారం ఉపసంహారణ అనతరం పోటీలలో ఉండే జాబితాతో పాటు, ఏకగ్రీవంగా ఎన్నికైన పోస్టులు ప్రకటిస్తామని తెలిపారు.

అనుమానాస్పద వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఆలేరుటౌన్ : అనుమానాస్పద వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆలేరు ఎస్ఐ రజనీకర్ తెలిపారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం రాత్రి ఒకటవ వార్డులో మెయిన్ రోడ్డుపై ఉంటున్న కాలనీవాసులకు, దొంగతనాల నివారణ కొరకు అవగాహన నిర్వహించారు.దొంగలభారి నుండి విలువైన వస్తువులను ఎలా రక్షించుకోవాలో తెలియజేశారు. అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కొత్త వ్యక్తులకు ఇల్లు అద్దెకిస్తే వారికి సంబంధించిన ఆధార్ కార్డును తప్పకుండా తీసుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో పీసీ నవీన్, కానిస్టేబుల్ రాజు, కాలనీవాసులు ద్వారపు శంకర్, దుబాయ్ అశోక్,సిద్ధంకి మాధవరెడ్డి, ఎండి బాబా,సంతోష్,గిరి,శ్రీను పాల్గొన్నారు.

దాశవ్వకు అండగా ఉంటా

సంస్థాన్‌నారాయణపురం : మండలం కేంద్రానికి చెందిన వృద్ధురాలు దాశవ్వకు ఎనిమిది నెలల నుండి వృద్ధాప్య పింఛన్ నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతుంది.విషయం తెలుసుకున్న గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ ,బీఆర్ఎస్ జిల్లా నాయకులు శివరాత్రి కవిత విద్యాసాగర్ రూ.10 వేల ఆర్థికసాయాన్ని శుక్రవారం బీఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ భిక్షం, ప్రధాన కార్యదర్శి ఎడ్ల సత్తయ్య,ఉప్పల శ్రీను, రాసాల వెంకటేష్, చిలువేరు శంకర్, జనగాం నరసింహ, కొండ శ్రీకాంత్, సాయికిరణ్ పాల్గొన్నారు.

జర్నలిస్టులకు కేటాయించిన ఇండ్ల స్థలాలు అప్పగించాలి



నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మండల కేంద్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం అధికారికంగా కలెక్టర్ ఉత్తర్వులతో 2023లో జర్నలిస్టులకు కేటాయించిన ఇండ్ల స్థలాలను అప్పగించాలని, డిమాండ్ చేస్తూ. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం ఒకరోజు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 2023లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాధరి కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో తహసీల్దార్ సర్వే చేసి కలెక్టర్ ఇచ్చిన నివేదిక ఆధారంగా మున్సిపాలిటీ జామ చెట్ల బావి రోడ్డులో సర్వేనెంబర్ 151 లో ప్రభుత్వ భూమిలో 1.20 స్థలం కేటాయించారని,ఆ స్థలంలో ఒక్కొక్కరికి 120 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు ఇచ్చి పట్టాలు ఇచ్చారని,ఆ స్థలంపై చదును చేయడానికి వెళ్లడం తో అక్కడ వున్నా గ్రామస్థులు అడ్డుపడడంతో స్థలాలపై పొజిషన్ ఇప్పించేందుకు తహసీల్దార్ ఎస్సైకి ప్రొటెక్షన్ లెటర్ ఇచ్చిన ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల గెలిచిన ఎమ్మెల్యే మందుల సామేలు దృష్టికి తీసుకెళ్లగా స్థలాల సమస్యలు పరిష్కరించి హామీలు ఇచ్చి విస్మరించారని, పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి ఈ విషయం తీసుకెళ్లగా కాలయాపన చేస్తున్నారే తప్ప సమస్యలు మాత్రం పరిష్కరించడం లేదని జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అధికారులు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోకపోవడంతో నిరసన కార్యక్రమానికి పునుకోవాల్సి వచ్చిందని.తెలిపారు. ఇప్పటికైనా జర్నలిస్టులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను అప్పగించి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే, అధికారులను కోరారు.అనంతరం జర్నలిస్టులు నిరసనకు పార్టీల నాయకులు మద్దతు తెలిపారు.బీఆర్ఎస్, సీపీఐ(ఎం), టీడీపీ, సీపీఐ, బీజేపీ, బీసీ రిజర్వేషన్ సాధన సమితి, రాజకీయ విద్యార్థుల పార్టీ నాయకులు జర్నలిస్టులకు ఇచ్చిన ఇండ్ల స్థలాల అప్పగించేంతవరకు తమకు తోడుగా ఉంటావని సంఘీభావం ప్రకటించారు. నిరసన కార్యక్రమానికి సింగిల్ విండో చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మందుల సామేలుతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారు. అనంతరం నిమ్మరసం ఇచ్చి దీక్ష నిరసన కార్యక్రమాన్ని విరమింపజేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు జర్నలిస్టులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మార్కెట్ మాజీ కమిటీ చైర్మెన్లు కొనతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్ర నాథ్, సీపీఐ మండల కార్యదర్శి అన్నపు వెంకట్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యాదగిరి, మండలకార్యదర్శి గుండు వెంకటనర్సు, బీసీ రిజర్వేషన్ సాధన సమితి అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటర్ జిల్లా కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రు అనిల్ కుమార్, టిడిపి మండల అధ్యక్షులు దామెరోజు సత్యనారాయణ,బీజేపీ కందుకూరి ప్రకాష్, సజ్జన మనోహర్, ఎడ్ల నరేష్, పుల్కరం మల్లేష్, నరసయ్య, నాయకులు బొడ్డుపల్లి మైసయ్య, గాలిబ్ పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) జనచైతన్య పాదయాత్ర సభ్యులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన జనచైతన్య పాదయాత్ర బృందం సభ్యులకు,పాల్గొన్న నాయకులకు,ఎండ తాపం నుండి పశమనం కలిగించేందుకు రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. పేద ప్రజల పట్ల తనకున్న సేవాభావం చాటుకున్నారు.

విద్యా హక్కు చట్టానికి తూట్లు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పట్టణంలో కొన్ని ప్రైవేటు పాఠశాలలు విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘించి పాఠశాలలు నడుపుతున్నారని బీజేవైఎం మండల అధ్యక్షులు పబ్బు వంశీగౌడ్ అన్నారు.శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఓ ప్రవేటు పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల పేరుతో అక్రమ వసూళ్లు చేస్తున్నారని స్థానిక మండల విద్యా అధికారికి వినతిపత్రం అందజేశారు. అనుమతులు లేకుండా విద్యాసంస్థలను నడుపుతున్నారని పాఠశాల గేటు ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దండు భాస్కర్‌గౌడ్, మునగాల రాజశేఖర్‌రెడ్డి, చింతకింది కిషోర్ ,పందుల శరత్‌గౌడ్, పల్లెవెంకటేశ్, శివ, మల్లారెడ్డి, వినంరెడ్డి, గౌతమ్, సాయి భానుప్రసాద్‌చమధు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలంలోని చిన్న లక్ష్మాపురం, నాగయపల్లి తండా గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి రూ.20 లక్షలవ్యయంతో సీసీరోడ్డు నిర్మాపనులను మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గెలిచిన నాటినుండి నేటి వరకు గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు శంకర్‌నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి, నాగయపల్లి తాజా మాజి ఎంపీటీసీ కోమటిరెడ్డి సంతోష భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొమిరిశెట్టి నరసింహులు,గడ్డమీది నిఖిల్‌గౌడ్, కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, పీన్రెడ్డి నర్సింహారెడ్డి, కొత్త సత్తిరెడ్డి, పోచయ్య గౌడ్,భూపాల్‌రెడ్డి, ఆగభూషి, మోత్కుపల్లి రవి,నరేందర్‌నాయక్, కృష్ణారెడ్డి, మోహన్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి సాయికుమార్ పాల్గొన్నారు.

ఉద్యోగులు, కార్మికులు ఏకాగ్రతతో పనిచేయాలి

- డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.వి శ్రీదేవి

నవతెలంగాణ-సూర్యాపేట

ఉద్యోగులు కార్మికులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఏకాగ్రతతో పనిచేయాలని డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.వి శ్రీదేవి అన్నారు. శుక్రవారం స్థానిక సువెన్ ఫార్మా సూటికల్స్ లిమిటెడ్ కంపెనీ ఆవరణలో నిర్వహించిన 54 వ జాతీయ భద్రత ముగింపు వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కంపెనీ యాజమాన్యం అందజేస్తున్న భద్రత పరికరాలని ప్రతి ఒక్కరూ ధరించి బాధ్యతగా కంపెనీలో పనిచేయాలని పేర్కొన్నారు. కంపెనీ యాజమాన్యం అంద జేస్తున్న భద్రత పరికరాలను ధరించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులపై, కార్మికులపై ఉందన్నారు. ఉద్యోగ నిర్వహణలో కాకుండా మనం చేస్తున్న ప్రతి పనిలోనూ జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. అనంతరం కంపెనీ ఆవరణలో ఏర్పాటుచేసిన భద్రతా పరికరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జాతీయ భద్రత వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి ఆమె చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. పివి రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కంపెనీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఎం రమేష్ బాబు, ప్రొడక్షన్ ఎంవీ రమణ, డివి శేషగిరి, డి సుధాకర్, మెయింటెనెన్స్ పి జె రాయుడు, స్టోర్స్ మేనేజర్ టి శ్రీనివాస్,మేనేజర్ అర్వి రమణ, హెచ్ఆర్ అండ్ అడ్మిన్ సీనియర్ మేనేజర్ బగ్గు వెంకటరమణ, డిప్యూటీ మేనేజర్ దుస్సా సైదులు తదితరులు పాల్గొన్నారు.



ధర్నాకు తరలిన సీపీఐ(ఎం) మండల నాయకులు

నవతెలంగాణ-మర్రిగూడ

పలు సమస్యల పరిష్కారానికై శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు చేపట్టిన ధర్నాలో సిపిఎం మర్రిగూడ మండల నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య,మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాములు,సల్వోజు రామలింగా చారి,పగిళ్ల రామచంద్రం,ఏరుకొండ రాఘవేంద్ర, ఉప్పునూతల పురేందర్,పగిళ్ల మల్లేష్, రాములు,నరసింహ పాల్గొన్నారు.

